# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
5-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక:18

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


పశ్చిమ బెంగాల్లో ఈసారి ఎన్నికల పోరు మహాసంగ్రామాన్ని తలపిస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో ఈసారి అధికారంలోకి రావాలని భారతీయ జనతా పార్టీ భావిస్తోంది. మరోవైపు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ సైతం పట్టు సడలకుండా చూసుకుంటున్నారు. చాలావరకు సర్వేలు టిఎంసీ కి అనుకూల ఫలితాలు ఇస్తున్నాయి. మరి కొన్ని సర్వేలు మాత్రం బిజెపికి అనుకూలం అని చెబుతున్నాయి. అయితే గెలుపు ఓటములను నిర్దేశించేది మాత్రం ముస్లిం మైనారిటీలు.



# దీదీని వణికిస్తున్న ఓవైసీ!


## పశ్చిమ బెంగాల్లో ఎంఐఎం పోటీ

- స్థానిక నేత హుమయున్ కబీర్ పార్టీతో పొత్తు
- టిఎంసి శ్రేణుల్లో కలవరం
- పదుల సంఖ్యలో నియోజకవర్గాలపై ప్రభావం

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:**

ఇప్పటివరకు ఆ వర్గాలన్నీ మమతా బెనర్జీకి అండగా ఉండేవి. సహజంగానే బిజెపి పై హిందుత్వముద్ర ఉండడంతో మైనార్టీ ఓటు బ్యాంక్ అంత మమతా బెనర్జీ కొల్లగొట్టేవారు. కానీ ఇప్పుడు ఓవైసీ ప్రవేశంతో పూర్తిగా సీన్ మారుతోంది బెంగాల్లో. మజ్లిస్ ఈ ఎన్నికల్లో బెంగాల్లో బరిలో దిగుతోంది. స్థానిక ముస్లిం నేత హుమాయాన్ కబీర్ పెట్టిన పార్టీతో పొత్తు పెట్టుకుంటున్నారు. ముస్లింల ఓటు బ్యాంకు ను

2లో



# కాంగ్రెస్‌కు మరో షాక్!



హస్తం పార్టీకి గుడ్ బై చెప్పే యోచనలో ధర్మపురి సంజయ్

సరైన గుర్తింపు లేదన్న మనస్థాపంతో డి ఎస్ కుమారుడు

నిజామాబాద్ జిల్లాలో మారుతున్న రాజకీయ సమీకరణలు

కాంగ్రెస్ పార్టీకి మరో సీనియర్ నేత రాజీనామా చేస్తారా? జీవన్ రెడ్డి బాట పడతారా? పూర్తిగా అసంతృప్తితో ఉన్నారా? అందుకే కీలక నిర్ణయం తీసుకున్నారా? ఇంతకీ ఎవరా నేత? అంటే ధర్మపురి సంజయ్. దివంగత నేత ధర్మపురి శ్రీనివాస్ తనయుడు. బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ సోదరుడు. త్వరలో ఆయన కాంగ్రెస్ కు కటీఫ్ చెబుతారని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

కాంగ్రెస్ పార్టీలో చెరగని ముద్ర.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వ్యవహరించారు ధర్మపురి శ్రీనివాస్. ఆయన హయాంలోనే రెండుసార్లు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అప్పట్లో రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్లో కీలక మంత్రిగా కూడా వ్యవహరించారు. 2014 వరకు మంత్రిగా కొనసాగారు. అయితే తెలంగాణ ఏర్పడిన తర్వాత అనివార్య కారణాలతో కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. గులాబీ పార్టీలో చేరి రాజ్యసభ సభ్యుడు అయ్యారు. అక్కడకు కొంత కాలానికి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కేవలం కాంగ్రెస్ పార్టీ పై మమకారంతో తిరిగి వస్తున్నానని.. తాను చనిపోతే తనపై కాంగ్రెస్ జెండా కప్పాలంటూ చెప్పిన నాయకుడు ధర్మపురి శ్రీనివాస్. అయితే డీఎస్ వెంట నడిచారు ఆయన తనయుడు సంజయ్. కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ వచ్చారు. ఆయన సోదరుడు ధర్మపురి అరవింద్ మాత్రం బిజెపిలో చేరి నిజామాబాద్ ఎంపీ అయ్యారు.. అయితే డిఎస్ మరణించిన సమయంలో

- మిగతా 2వ పేజీలో

# సజ్జల అవుట్.. చెవిరెడ్డి ఇన్.!





జగన్ మావిగాన్ ప్రతిపాదన వెనుక భాస్కర్ రెడ్డి

రాజధాని ప్రతిపాదన విషయంలో

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే విమర్శలు

ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. కూటమి వర్సెస్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నట్టు పరిస్థితి ఉంది. ముఖ్యంగా అమరావతి రాజధానిని ఎవరూ కదిలించలేని రీతిలో చట్టబద్ధత కల్పించేందుకు నడుంబిగించింది కూటమి సర్కార్. పార్లమెంటులో అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ బిల్లు ఆమోదించింది. రాష్ట్రపతి సంతకంతో గెజిట్ నోటిఫికేషన్ రానుంది. అయితే ఇంతలో జగన్మోహన్ రెడ్డి కొత్త రాజధాని ప్రతిపాదనతో ముందుకు వచ్చారు.

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:**

మచిలీపట్నం, విజయవాడ, గుంటూరులోని.. ఆంగ్ల అక్షరమాలలో పేర్లను కలుపుతూ మావిగన్ అనే పేరుతో రాజధాని ఏర్పాటు చేయాలని సూచించారు. అయితే దీనిపై రకరకాల ప్రచారం నడుస్తోంది. సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్స్ కు గురయ్యారు జగన్మోహన్ రెడ్డి.

2లో

# గజ్వేల్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముట్టడి

ఆగ్రహించిన బీఆర్ఎస్ శ్రేణులు

రేవంత్ ఆదేశాలతోనే దాడి: హరీశ్‌రావు

గజ్వేల్: సిద్ధిపేట జిల్లా గజ్వేల్‌లో మాజీ సీఎం, స్థానిక ఎమ్మెల్యే కేసీఆర్ కార్యాలయాన్ని కాంగ్రెస్

3లో



# బాసర'కు రూ. 225 కోట్లు

జ్ఞాన సరస్వతి ఆలయ అభివృద్ధిపై అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

శాస్త్రాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలి

ప్రధాన ఆలయాల్లో టీటీడీ తరహా నిబంధనలు అమలు చేయాలి

హైదరాబాద్: రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాల్లో తిరుమల తిరుపతి దేవస్థానాల తరహాలో నియమ నిబంధనలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. రాజకీయ పార్టీల సభలు, జెండాలు, ఎలాంటి ప్రదర్శనలు లేకుండా కేవలం ఆధ్యాత్మికతకు పెద్ద పీట వేయాలని స్పష్టం చేశారు. రూ. 225 కోట్లతో బాసర దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

# వైసీపీ ఎమ్మెల్సీల రాజీనామా ఆమోదం!

## ఏడాదికి పైగా పెండింగ్ లోనే

కోర్టు ఆదేశాలతో నిర్ణయం అనివార్యం

ఆమోదానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్న మండలి చైర్మన్



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ రాజీనామాకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకోనున్నారు శాసనమండలి చైర్మన్. ఏడాది కిందట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చాలామంది ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. పదవులకు సైతం గుడ్ బై చెప్పారు.


2లో

# తమిళనాడులో గెలుపు ఎవరిది?!

- ప్రీ పోల్ సర్వేల్లో డీఎంకే వైపు మొగ్గు
- అన్న డీఎంకేకు తగ్గని ఆదరణ
- టీవీకే విజయ్ కు సైతం 20% వరకు ఓట్లు
- ఆసక్తికరంగా ద్రవిడ రాజకీయం

**క్రైమ్ మిర్రర్, పొలిటికల్ డెస్క్:**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు సమయం ముంచుకొస్తోంది. ఇక్కడ చాలా పార్టీలు బరిలో ఉన్నాయి.





2లో

# వైసీపీకి బొత్స గుడ్ బై!

## జగన్ కొత్త రాజధాని ప్రతిపాదనతో మనస్థాపం

- నిర్ణయాలు మార్చుకోవడం పై ఆవేదన
- విశాఖ విషయంలో యూటర్న్
- ఓ 20 మంది నేతలతో కాంగ్రెస్ లోకి...?



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:**

వైఎస్ఆర్ కాంగ్రెస్ సీనియర్ నేత బొత్స పార్టీకి గుడ్ బై చెబుతారా? ఆయనతో పాటు మరో 20 మంది వరకు మాజీ ఎమ్మెల్యేలు

# అమెరికాకు చావు దెబ్బ!..

అయినా ఆడంబర ప్రకటనలు ఆపని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

పశ్చిమాసియా యుద్ధంలో అగ్ర రాజ్యానికి భారీ ఆర్థిక నష్టం

ఒకే రోజు రెండు విమానాలు, రెండు హెలికాప్టర్ల కూల్చివేత

గత 20 ఏండ్ల కాలంలో ఆ దేశానికి ఇదే భారీ ఎదురు దెబ్బ

వాషింగ్టన్: ఎన్నో యుద్ధాలు చేసిన అనుభవం ఉన్న అగ్ర రాజ్యం అమెరికాకు ఇరాన్‌తో జరిగిన పశ్చిమాసియా యుద్ధంలో మాత్రం చావు దెబ్బ తగిలింది! ప్రాణ నష్టం పెద్దగా లేకపోయినప్పటికీ, ఆ దేశ చరిత్రలో

3లో

# తమిళనాడులో గెలుపు ఎవరిది?!

(మొదటి పేజీ తరువాయి)

కూటమిగా ముందుకు సాగుతున్నాయి. పార్టీల మధ్య టిక్కెట్ల పంపకాలు పూర్తయ్యాయి. నామినేషన్ల పర్వానికి అంతా సిద్ధం అవుతుంది. అయితే ఇక్కడ అధికార డిఎంకె మరోసారి పవర్ లోకి వచ్చేందుకు సర్వశక్తులు ఒడ్డుతోంది. అన్న డీఎంకే కూటమితో పాటు విజయ్ సైతం బరిలో ఉన్నారు. త్రిముఖ పోటీలో విజేత ఎవరు అన్నది తెలియడం లేదు. ఈ నేపథ్యంలో ప్రీపోల్ సర్వేలు బయటకు వచ్చాయి. ఆసక్తికర ఫలితాలను ఇస్తున్నాయి ఈ సర్వే సంస్థలు. అయితే మెజారిటీ సర్వే సంస్థలు డీఎంకే వైపు మొగ్గు చూపుతుండడం విశేషం.

- లోక్ పోల్ మెగా సర్వే ప్రకారం.. డీఎంకే 40 శాతం ఓట్లతో 1081 నుంచి 190 సీట్ల వరకు దక్కించుకుంటుందని తేలింది. తద్వారా స్టాలిన్ మరోసారి సీఎం గా ఎన్నికయ్యే అవకాశం ఉంది. ఒక్కో నియోజకవర్గంలో 500 మందితో.. లక్ష మంది శాంపిల్స్ తీసుకొని ఈ సర్వే చేసినట్లు సదరు సంస్థ ప్రకటించింది. డీఎంకే వ్యతిరేక ఓటు చీలిపోవడంతో స్టాలిన్ కు కలిసి వచ్చే అంశంగా తేల్చింది.
- ప్యారా వీల్ సర్వే ప్రకారం.. డీఎంకే 41.5% ఓట్లు సాధిస్తుందని.. అన్న డీఎంకే కూటమి 36.2% ఓట్లు సాధిస్తుందని.. డీవీకే విజయ్ పార్టీ 13.6% ఓట్లు... ఎన్టికే 7.9% ఓట్లను పొందే అవకాశం ఉంది. ఈ సర్వే ప్రకారం డీఎంకే స్పష్టమైన మెజారిటీతో మరోసారి అధికారం చేపట్టే ఛాన్స్ కనిపిస్తోంది.
- అగ్ని న్యూస్ సర్వీస్ సర్వే ప్రకారం డీఎంకే సూపర్ విక్టరీ సాధిస్తుందని తేలింది. ఆ పార్టీ ఏకంగా 180 నుంచి 234 సీట్లు దక్కించుకుంటుందని సర్వే తేల్చింది. అన్నా డీఎంకే 54 సీట్లతో నిలవచ్చు అని తేల్చి చెప్పింది.
- ఐఏఎన్ఎస్ మ్యాట్రిచ్ సంస్థ మాత్రం అన్న డీఎంకే కు ఆధిక్యత ఉంటుందని తేల్చింది. 11 నుంచి 127 సీట్లతో ముందు వరుసలో నిలవనుంది. డీఎంకే కనిష్టంగా 104, గరిష్టంగా 114 సీట్లను సాధిస్తుందని తేల్చింది. హంగ్ వస్తుందని తేల్చి చెప్పింది.
- న్యూస్ 18 ఓటు వైపు సర్వే డిఎంకెకు స్వల్ప హెచ్చు ఉంటుందని తేల్చింది. డీఎంకే కు 40 శాతం, అన్నా డీఎంకేకు 38% ఓట్లు వచ్చే అవకాశం ఉంది. విజయ్ పార్టీకి 15 శాతం వరకు ఓట్లు వస్తాయని తేల్చింది.
- లయోలా కాలేజ్ ఐపిడిఎస్ సర్వేలో విజయ్ పార్టీ పరిస్థితి బాగుంటుందన్న ఫలితాలు వచ్చాయి. విజయ్ పార్టీ ఏకంగా 50 సీట్లు వరకు సాధించవచ్చని.. 80 సీట్లలో ఆ పార్టీ రెండో స్థానంలో నిలుస్తోందని చెబుతోంది. ప్రత్యేకించి యువత విజయ్ పార్టీ వైపు మొగ్గు చూపినట్లు తేల్చింది.

## చివరి వరకు ఉత్కంఠ..

ప్రిపోల్స్ ట్రెండింగ్ చూస్తుంటే మాత్రం తమిళనాడు ఫలితాలు ఉత్కంఠ రేపే అవకాశం కనిపిస్తోంది. చాలా సర్వేలు డీఎంకేకు అధిక్యం ఇచ్చాయి. ఓట్ల పరంగా కూటమి 40 నుంచి 45 శాతం వరకు దక్కించుకునే ఛాన్స్ కనిపిస్తోంది. సీట్ల పరంగా 130 నుంచి 150 వరకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అయితే ఇప్పటివరకు అన్న డీఎంకే విషయంలో ఒక ప్రచారం ఉంది. ఆ పార్టీ పని అయిపోయిందని అంతా భావించారు. కానీ 30 నుంచి 40% ఓట్లతో తమిళనాడు రాజకీయాల్లో ఇంకా అన్న డిఎంకె ప్రభావం కొనసాగుతుందని స్పష్టమవుతోంది. అయితే ఏకంగా విజయ్ కు 15 నుంచి 20 శాతం ఓట్లు దక్కుతాయి అంటే ఆయన సైతం తమిళనాడు రాజకీయాల్లో ఆప్షన్ కావచ్చు అని తేలిపోయింది. మొత్తానికి అయితే తమిళనాడు ఎన్నికల్లో అన్ని పార్టీలకు మిశ్రమ ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. కానీ డిఎంకెకే ఎక్కువగా ఛాన్స్ కనిపిస్తోంది. మరి తమిళనాడు ప్రజలు అంతిమ తీర్పు ఎలా ఉండబోతుందో చూడాలి.

# వైసీపీకి బొత్స గుడ్ బై!

ఫ్యాన్ పార్టీకి రాజీనామా చేయనున్నారా? కాంగ్రెస్ గూటికి చేరుతారా? ఇటీవల జగన్మోహన్ రెడ్డి వైఖరితో వారు ఈ నిర్ణయానికి వచ్చారా? పొలిటికల్ సర్కిల్లో ఇప్పుడు ఇదే చర్చ నడుస్తోంది. ప్రధానంగా మావిగాన్ రాజధాని ప్రతిపాదనతో ఉత్తరాంధ్ర వైసీపీ నేతలు పునరాలోచనలో పడినట్లు ప్రచారం నడుస్తోంది. ఇలా అయితే పార్టీలో ఉండలేమని తేల్చి చెప్పినట్లు సమాచారం.

**పెద్ద ఎత్తున ప్రచారం..**

వైయస్సార్ కాంగ్రెస్ మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అప్పటివరకు ఉన్న అమరావతిని కాదని మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చారు. ప్రధానంగా విశాఖకు పాలనా రాజధాని కేటాయించారు. అయితే దీనిపై ఉత్తరాంధ్ర వైసీపీ నేతలు పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నారు. విశాఖ పాలన రాజధాని అయితే ఉత్తరాంధ్ర శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఆరు సంవత్సరాలుగా ఇదే తరహా ప్రచారం చేస్తూ వచ్చారు. కానీ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి మచిలీపట్నం- విజయవాడ- గుంటూరు క్యారీడర్ ను రాజధానిగా అభివృద్ధి చేయాలన్న ప్రతిపాదన పెట్టారు. ఇది ఎంత మాత్రం ఉత్తరాంధ్ర వైసీపీ నేతలకు సహించడం లేదు. తమను అడ్డగోలుగా జగన్మోహన్ రెడ్డి ముంచేస్తున్నారన్న బాధ సీనియర్ నేతల్లో ఉంది.

**సీనియర్ మోస్ట్ లీడర్..**

ఉమ్మడి రాష్ట్రంలోనే సీనియర్ మోస్ట్ లీడర్ బొత్స. రోశయ్య తరువాత బొత్స ముఖ్యమంత్రి పదవిని అలంకరిస్తారని ప్రచారం సాగింది. అప్పట్లో స్పీకర్ గా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డికి సీఎం పదవి వరించింది. దీంతో బొత్సకు మంత్రి పదవితో పాటు పిసిసి అధ్యక్ష పదవి ఇచ్చారు. 2014 ఎన్నికల్లో రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ నేతలంతా బయటకు వెళ్లిపోయారు కానీ.. బొత్స ఫ్యామిలీ మాత్రం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగింది. ఆ ఎన్నికల్లో చీపురుపల్లి నుంచి పోటీ చేసిన బొత్స వైసీపీ కంటే రెండో స్థానంలో నిలిచారు అంటే ఆయన బలం ఏ పాటిదో తెలుస్తోంది. అయితే కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకుంటుందని వేచి చూశారు బొత్స. కానీ పరిస్థితి మారకపోవడంతో జగన్మోహన్ రెడ్డి 2017లో పాదయాత్ర చేస్తున్న సమయంలో ఆ పార్టీలో చేరారు. 2019 ఎన్నికల్లో విజయనగరం జిల్లాతో పాటు ఉత్తరాంధ్రలో వైసిపి గెలుపు కోసం పని చేశారు బొత్స. అప్పట్లో విశాఖను పాలనా రాజధానిగా ప్రకటించడంతో బొత్స చాలా యాక్టివ్ గా పని చేశారు. ఇప్పుడు 2024 ఎన్నికల్లో ఓడిపోయిన వైసీపీ బలోపేతానికి కృషి చేస్తూ వచ్చారు. కానీ ఎప్పటికప్పుడు జగన్మోహన్ రెడ్డి తన నిర్ణయాల విషయంలో యూటర్న్ తీసుకుంటున్నారు. ఇది ఎంత మాత్రం బొత్సకు మింగుడు పడడం లేదని తెలుస్తోంది. తాజాగా రాజధానుల విషయంలో జగన్మోహన్ రెడ్డి వైఖరి మారడంతో బొత్స అండ్ కో పునరాలోచనలో పడినట్లు సమాచారం. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ నుంచి భారీ ఆఫర్ వచ్చినట్లు తెలుస్తోంది. బొత్స వైసీపీకి గుడ్ బై చెబుతారని సోషల్ మీడియాలో తెగ ప్రచారం నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

## ప్రజల్లోకి బలంగా బొత్స

ముఖ్యంగా బొత్స సత్యనారాయణ విశాఖ పాలనా రాజధానిగా ఎక్కువగా మాట్లాడారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర కోసం జగన్మోహన్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పుకొచ్చారు. ప్రజల్లోకి కూడా బలంగా ఈ అంశాన్ని తీసుకెళ్లారు. ఈ క్రమంలో ఆయన అమరావతిని స్మశాన వాటికతో పోల్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. వాస్తవానికి బొత్స సత్యనారాయణ సీనియర్ రాజకీయ నాయకుడిగా ఉండేవారు. ఎవరికీ నొప్పించే తత్వం ఆయనది కాదు. అటువంటి బొత్స అమరావతికి వ్యతిరేకంగా మాట్లాడి ఆ ప్రాంత ప్రజల ఎదుట విలన్ గా మారారు. అయినా సరే ఉత్తరాంధ్ర కు న్యాయం చేస్తారన్న భావనతోనే జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానుల కు జై కొట్టారు బొత్స. కానీ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి అకస్మాత్తుగా మావిగన్ తెరపైకి తెచ్చారు. దీంతో బొత్స పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. అనవసరంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉండి ఇబ్బంది పడడం కంటే.. మాతృ పార్టీ కాంగ్రెస్లో కి వెళ్లిపోవడం మేలన్న నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం సాగుతోంది.

# కాంగ్రెస్‌కు మరో షాక్!

(మొదటి పేజీ తరువాయి)

పరామర్శించిన కాంగ్రెస్ పెద్దలు సంజయ్ రాజకీయ భవిష్యత్తుకు హామీ ఇచ్చారు. కానీ మొన్నటి ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ టికెట్ ఆశించారు సంజయ్. కానీ వివిధ సమీకరణలో అవకాశం ఇవ్వలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లు సమీపిస్తోంది. కానీ ఎటువంటి నామినేటెడ్ పదవి కూడా కేటాయించలేదు. దీంతో సంజయ్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. త్వరలో ఆయన కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబుతారని టాక్ నడుస్తోంది.

**గులాబీ పార్టీలో చేరిక..**

ధర్మపురి శ్రీనివాస్ అప్పట్లో కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తితోనే గుడ్ బై చెప్పారు. అప్పట్లో తండ్రితో పార్టీ సంజయ్ బయటకు వచ్చి గులాబీ పార్టీలో చేరారు. 2023 ఎన్నికల కు ముందు కాంగ్రెస్ లో చేరారు సంజయ్. ఆయనకు పార్టీ టికెట్ ఇవ్వకపోయినా కాంగ్రెస్ పార్టీ మద్దతుగా ప్రచారం చేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం గట్టిగానే కృషి చేశారు. నిజామాబాద్ కార్పొరేషన్ గెలుపు వెనుక సంజయ్ కృషి ఉంది. వాస్తవానికి నిజామాబాద్ కార్పొరేషన్ తొలి మేయర్ గా కూడా సంజయ్ వ్యవహరించారు. స్థానికంగా విద్యావ్యాప్తగాను ప్రత్యేక గుర్తింపు ఉంది. నిజామాబాద్ జిల్లాకు చెందిన చాలామంది నేతలకు కార్పొరేషన్ పదవులు దక్కాయి. కానీ సంజయ్ విషయంలో మాత్రం కాంగ్రెస్ హై కమాండ్ మొండి చేయి చూపింది. అయితే కాంగ్రెస్ పార్టీలో తనకు సరైన గౌరవం దక్కలేదని సంజయ్ మనస్థాపంతో ఉన్నారట. కాంగ్రెస్ పార్టీకి అవసరమైనప్పుడు తీసుకొని.. ఇప్పుడు ఆయన అవసరం లేదన్నట్టు వ్యవహరించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారట. అందుకే పార్టీకి గుడ్ బై చెప్పడం మేలన్న నిర్ణయానికి వచ్చినట్లు పొలిటికల్ వర్గాల్లో చర్చి నడుస్తోంది.

**హస్తం పార్టీకి నష్టమే..**

ఒకవేళ ధర్మపురి సంజయ్ కాంగ్రెస్ పార్టీని నిజామాబాద్ జిల్లాలో ఆ పార్టీకి గట్టి షాక్ తగులుతుంది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఎందుకంటే ఆ జిల్లాలో ధర్మపురి శ్రీనివాస్ కుటుంబానికి మంచి పేరు ఉంది. అయితే కాంగ్రెస్ పార్టీలో ఉంటే తనకు సరైన గుర్తింపు దక్కదని భావించిన డిఎస్ కుమారుడు ధర్మపురి అరవింద్ బిజెపి బాట పట్టారు. కానీ సంజయ్ మాత్రం తన తండ్రి వెంట నడుస్తూ కాంగ్రెస్ పార్టీలోనే సుదీర్ఘకాలం కొనసాగారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే ఎటువంటి అవకాశాలు దక్కడం లేదని ఆయన బాధపడుతున్నారట. అందుకే కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబితేనే తనకు రాజకీయంగా అవకాశాలు దక్కుతాయని భావిస్తున్నారట. హైదరాబాదులో తన ముఖ్య అనుచరులతో పాటు శ్రేయోభిలాషులకు చర్చించి ఒక నిర్ణయం తీసుకునేందుకు సిద్ధపడుతున్నారట. ఒకటి రెండు రోజుల్లో ధర్మపురి సంజయ్ నుంచి కీలక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

# వైసీపీ ఎమ్మెల్సీల రాజీనామా ఆమోదం!

శాసనమండలి చైర్మన్ ఫార్మేట్ లో రాజీనామాలు. కానీ ఇంతవరకు వారి రాజీనామాలు ఆమోదానికి నోచుకోలేదు. ఎందుకంటే వారి రాజీనామాలను ఆమోదించిన మరుక్షణం శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గిపోతుంది. కూటమి బలం పెరుగుతుంది. అందుకే శాసనమండలి చైర్మన్ మోసేన్ రాజు ద్వారా రాజీనామాలను ఆమోదించకుండా ఏడాది పాటు జాప్యం చేయగలిగింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం. కానీ ఇప్పుడు కోర్టు ఆదేశాలతో మండలి చైర్మన్ ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది.

**శాసనమండలిలో బలం..**

2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. కానీ శాసనమండలిలో మాత్రం ఆ పార్టీ ఆధిపత్యం కొనసాగుతూ వస్తోంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన నాటికి శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం 38 వరకు ఉంది. అయితే ఫలితాలు వచ్చిన తర్వాత ఓ ఏడుగురు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కర్రీ పద్మశ్రీ, పోతుల సునీత, జయ మంగళం వెంకటరమణ, మర్రి రాజశేఖర్, జాఖియ కానం తమ పదవులను వదులుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పడమే కాదు రాజ్యసభ పదవులకు రాజీనామా చేశారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన చైర్మన్ మోసేన్ రాజు వారి రాజీనామాలను తొక్కి పెట్టారు.

**రాజ్యసభ సభ్యుల రాజీనామా ఆమోదం**

వాస్తవానికి ఎమ్మెల్సీలతో పాటు ఓ నలుగురు రాజ్యసభ సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. రాజ్యసభ పదవులకు రాజీనామా చేశారు. వారి రాజీనామాలు ఆమోదానికి నోచుకోవడం.. అలా ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగడం జరిగిపోయింది. కానీ వారితోనే రాజీనామాలు చేసిన ఎమ్మెల్సీలు విషయంలో మాత్రం జాప్యం జరిగింది. కేవలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన చైర్మన్ ఇందుకు కారణం. అయితే ఇందులో జయ మంగళం వెంకటరమణ హైకోర్టును ఆశ్రయించారు. తాము పార్టీ మారుతున్నందున నైతిక బాధ్యత వహిస్తూ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తే ఆమోదం తెలపడం లేదని కోర్టుకు విన్నవించారు. దీంతో న్యాయస్థానం స్పందించింది. మూడు వారాల్లోగా రాజీనామాలను ఆమోదించాలని నోటీసులు ఇచ్చింది.

**వ్యక్తిగతంగా విచారణ.**

న్యాయస్థానం ఇచ్చిన గడువు ముగియడంతో ఇప్పుడు ఎమ్మెల్సీల రాజీనామాను ఆమోదించక తప్పదు మండలి చైర్మన్ కు. ఇప్పటికే ఎమ్మెల్సీలను వ్యక్తిగతంగా పిలిచి రాజీనామాకు కారణాలు లిఖితపూర్వకంగా తెలుసుకున్నారు. తామంతా ఇష్టపూర్వకంగా.. పార్టీ మారుతున్నందున నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేసినట్లు వారు స్పష్టం చేశారు. అందుకే ఇప్పుడు మండలి చైర్మన్ ఎమ్మెల్సీల రాజీనామాను ఆమోదిస్తారని తెలుస్తోంది. అయితే ఇలా ఆమోదించిన ఈ ఏడు ఎమ్మెల్సీ స్థానాలు కూటమి ఖాతాలోనే పడతాయి. ఎందుకంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి బలం లేదు అసెంబ్లీలో..

# బాసర'కు రూ. 225 కోట్లు

బాసర జ్ఞాన సరస్వతి దేవాలయ అభివృద్ధికి సంబంధించి శనివారం ఆయన తన నివాసంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, సీఎస్ రామకృష్ణారావు, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. తొలుత బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ను అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించారు. ఆలయ అభివృద్ధి పనులకు రూ.225 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు తెలియజేశారు. మాస్టర్ ప్లాన్‌ను పరిశీలించిన సీఎం పలు మార్పులు సూచించారు. సంప్రదాయాలు, శాస్త్రాలను పరిగణనలోకి తీసుకొని భక్తుల విశ్వాసాలకు పెద్దపీట వేస్తూ.. బాసర ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని సీఎం సూచించారు. భవిష్యత్ అవసరాలు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని విశాలమైన రోడ్లు నిర్మించాలని ఆదేశించారు.

# దీదీని వణికిస్తున్న ఓవైసీ!


గణనీయంగా పొందడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అదే జరిగితే మమతా బెనర్జీ పార్టీకి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తడం ఖాయం.

**ఆది నుంచి టీఎంసీ కి అండ..**

గతంలో రెండు సార్లు మమతా బెనర్జీ అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం ముస్లిం మైనారిటీ ఓటు బ్యాంక్. వామపక్షాల బలం తగ్గిన తర్వాత ఆ రెండు వర్గాల ఓటు బ్యాంకు సొంతం చేసుకున్నారు మమతా బెనర్జీ. కానీ ఎన్నికల్లో మాత్రం అది కుదిరే పని కాదన్నట్టు తెలుస్తోంది. ఇప్పటివరకు టీఎంసీ ఓటు బ్యాంకుగా మైనారిటీ ఓట్లను కొల్లగొట్టేందుకు అసదుద్దీన్ ఓవైసీ రంగంలోకి దిగారు. తన ఎంఐఎం పార్టీని స్థానిక ముస్లిం నేత హుమాయున్ కబీర్ స్థాపించిన భారతీయ రిజర్వ్ పార్టీతో జత కలిపి పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇది బెంగాల్ రాజకీయాల్లోనే కీలక మార్పుగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కలయిక కచ్చితంగా మమతా బెనర్జీకి ఇబ్బందికరమని తేల్చి చెబుతున్నారు. కచ్చితంగా అధికార పార్టీగా ఉన్న టీఎంసీ కి ఇది ప్రతికూల అంశంగా అభివర్ణిస్తున్నారు.

**బెంగాల్లో ముస్లింలు అధికం..**

పశ్చిమ బెంగాల్ జనాభాలో సుమారు 30 శాతం ఉంటారు ముస్లిం ఓటర్లు. ఇప్పటివరకు వారు మమతా బెనర్జీ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తూ వచ్చారు. అయితే



ఇప్పుడు హైదరాబాది లీడర్ ఓవైసీ.. బెంగాల్ నాయకుడు హుమాయున్ కబీర్ తో చేతులు కలపడం తమకు నష్టమని టిఎంసి శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. ప్రధానంగా మూల్డా, ముర్షిదాబాద్, ఉత్తర దినజ్పూర్ వంటి ముస్లిం ప్రాబల్య జిల్లాల్లో ఈ కొత్త కూటమి పాగా వేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. వాస్తవానికి కబీర్ గతంలో టీఎంసీ లోనే పనిచేశారు. మమతా బెనర్జీ పార్టీలోనే కీలక నేతగా ఎదిగారు. అయితే మమతా బెనర్జీ తీరును నిరసిస్తూ అసంతృప్తితో పార్టీ నుంచి బయటకు వచ్చేసారు. సొంత పార్టీని ఏర్పాటు చేసుకున్నారు. తాను ఒంటరిగా వెళ్లడం కంటే ఓవైసీ తో చేతులు కలిపితేనే మమతా బెనర్జీకి చెక్ చెప్పవచ్చని కబీర్ భావిస్తున్నారు. అయితే ఈ కొత్త కలయికతో ముస్లిం ఓట్లు చిలే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. మమతా బెనర్జీకి రాజకీయంగా ఇది పెద్ద గండంగా మారింది.

**వాగ్దాటితో ఓవైసీ..**

ఉత్తరాది రాష్ట్రాల్లోని ముస్లిం ప్రభావిత ప్రాంతాల్లో ఎంఐఎం గట్టిగానే ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా ఓవైసీ జాతీయ స్థాయిలో సైతం ముస్లింలలో ప్రభావం చూపగల నేత. అందుకే కబీర్ టీఎంసీ నుంచి బయటకు వచ్చి ఓవైసీ తో చేతులు కలిపారు. ఈ పరిణామం మమతా బెనర్జీకి ఎంత మాత్రం మింగుడు పడడం లేదు. అందుకే ఇప్పుడు ఓవైసీ ని టార్గెట్ చేస్తున్నారు మమతా బెనర్జీ. బిజెపికి బీటింగా అభివర్ణిస్తున్నారు. అయితే గతంలో ఎంఐఎం ను హైదరాబాద్ పార్టీగా కొట్టి పారేశారు దీదీ. కానీ ఇప్పుడు అదే పార్టీతో తనకు ఇబ్బందికర పరిస్థితులు రావడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ పొత్తు వల్ల కనీసం పది నుంచి పదిహేను శాతం ముస్లిం ఓట్లు చీలిపోతే.. పదుల సంఖ్యలో నియోజకవర్గాల్లో గెలుపు ఓటములు తారుమారు అవుతాయని భావిస్తున్నారు. పైగా ఓవైసీ ఇప్పుడు ముస్లింలను ఓటు బ్యాంకు గానే చూసుకుంటున్నారని.. అందుకే మనమే సొంతంగా గెలిస్తే ప్రభుత్వాలను నిర్ధారించుకోవచ్చు అని ఇస్తున్న పిలుపు ముస్లింలను ఆకర్షిస్తోంది. ఓవైసీ తనదైన శైలిలో వాగ్దాటితో ఈ వాదనకు మరింత బలాన్ని చేకూరుస్తున్నారు. ఫలితంగా మమతా బెనర్జీ పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన కలవరం నెలకొంది.




## ప్రజా సమస్యలు పరిష్కరించాలని సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతి
### బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు



గండిపేట(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరించి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు అన్నారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ శానిటేషన్ సమస్యలు, గోతులమయంగా మారిన రోడ్లు, స్ట్రీట్ లైట్స్, ?్రడై నేజీ వ్యవస్థ, రోడ్లు పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఇదే విషయాలను కమిషనర్‌కు విన్నవించామని ఆయన సానుకూలంగా స్పందించారని సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు.

# సజ్జల అవుట్.. చెవిరెడ్డి ఇన్.!

(మొదటి పేజీ తరువాయి)

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సైతం దీనిపై ఆశ్చర్యం వ్యక్తం చేశాయి. ఇప్పటికే రాజధానుల అంశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ డ్యామేజ్ జరిగింది. ఈ తరుణంలో జగన్మోహన్ రెడ్డి ఇటువంటి ప్రకటన చేయడం ఏమిటి అనే ప్రశ్న ఉత్పనం అయ్యింది. జగన్మోహన్ రెడ్డికి స్క్రిప్ట్ ఎవరు రాశారు అంటూ ప్రశ్నించేదాకా పరిస్థితి వచ్చింది.

**అది సజ్జల స్క్రిప్ట్ కాదు..**

సాధారణంగా జగన్మోహన్ రెడ్డి ప్రకటనల విషయంలో సజ్జల రామకృష్ణారెడ్డి ఉంటారన్నది ఒక వాదన. స్వతహాగా జర్నలిస్ట్ అయిన సజ్జల రామకృష్ణారెడ్డి ఇచ్చిన స్క్రిప్టును జగన్మోహన్ రెడ్డి చదువుతుంటారని వైసిపి వర్గాల్లోనే ఒక ప్రచారం ఉంది. కానీ ఇటీవల వైసీపీలో పెద్దగా యాక్టివ్ గా లేరట సజ్జల రామకృష్ణారెడ్డి. వైసీపీ సీనియర్ల నుంచి వచ్చిన ఫిర్యాదులు.. సజ్జల రామకృష్ణారెడ్డి వ్యవహార శైలి తో ఆయనను జగన్మోహన్ రెడ్డి సైడ్ చేసినట్లు ప్రచారంలో ఉంది. మరి ఈ స్క్రిప్టు ఎవరు ఇచ్చి ఉంటారు? అంటే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. తాడేపల్లిలో సజ్జల రామకృష్ణారెడ్డి ప్రాధాన్యత తగ్గిన క్రమంలోనే.. ఇప్పుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేరు తెరపైకి వచ్చింది.

**తప్పుడు సర్వేలతో..**

జగన్ మావిగన్ ప్రకటనతో ఆవేశంలో ఉన్నాయి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. వారంతా ఇప్పుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారట. ఎన్నికలకు ముందు తాను ప్రత్యక్ష ఎన్నికల పోటీ నుంచి తప్పుకొని.. జగన్మోహన్ రెడ్డి వెంట ఉండేందుకు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తెగ ప్రయత్నం చేశారట. అందుకు జగన్మోహన్ రెడ్డి అంగీకరించారట. కానీ ఇంతలోనే ఆయనను ఒంగోలు పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయించారు జగన్మోహన్ రెడ్డి. అయితే ఎన్నికల్లో టికెట్లు కేటాయించడంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కీరోల్ ప్లే చేశారట. ఆయన ఇచ్చిన సర్వే రిపోర్టులతోనే జగన్మోహన్ రెడ్డి చాలామంది నేతలను నియోజకవర్గాలు మార్చారట. సర్వేలు కూడా చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీదే విజయం అని చెవిరెడ్డి తేల్చారట. జగన్మోహన్ రెడ్డి దీనిని విశ్వసించారట. అటు ఎన్నికల్లో అభ్యర్థుల మార్పు ప్రతికూల ఫలితాలు ఇవ్వగా.. చెవిరెడ్డి ఇచ్చిన సర్వే రిపోర్టులు కూడా తప్పు అని తేలాయి. అందుకే ఆ మధ్యన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని జగన్మోహన్ రెడ్డి పక్కన పెట్టినట్లు ప్రచారం నడిచింది. అయితే ఇప్పుడు లిక్కర్ స్కామ్ లో బెయిల్ పై బయటకు వచ్చిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తాడేపల్లి కి రావడంతో జగన్ సజ్జలను తప్పించినట్లు ప్రచారం సాగుతోంది. మావిగన్ రాజధాని ప్రతిపాదన స్క్రిప్టు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇచ్చినట్లు వైసిపి వర్గాల్లోనే ఒక ప్రచారం ఉంది. అయితే ఎందుకు చెవిరెడ్డిని జగన్ ప్రాధాన్యం ఇస్తున్నారో.. సజ్జలను ఎందుకు సైడ్ చేశారో.. ఎవరికి అంతుపట్టడం లేదు.





## బిల్డింగ్ యజమానులకు ఎలాంటి నష్టం జరగకుండా రోడ్డు వేయాలి

**గండిపేట(క్రైం మిర్రర్):** బిల్డింగ్ యజమానులకు ఎలాంటి నష్టం జరగకుండా రోడ్డు వేస్తే సహకరిస్తామని మాజీ సర్పంచ్ ఆర్.గణేష్‌గుప్తా తెలిపారు. శంషాబాద్ బస్ స్టాండ్ నుంచి రాళ్లగూడ వరకు రోడ్డు వెడల్పు పనులు చేస్తున్నందున ఇరువైపులా ఉన్న బిల్డింగ్ యజమానులకు ఎలాంటి నష్టం జరగకుండా రోడ్డు వేస్తే భవన యజమానులు, పట్టణ ప్రజలు సహకరిస్తామని శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్‌గౌడ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కొలన్ మహేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్, కోఆప్షన్ సభ్యులు ప్రసాద్, బిల్డింగ్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.




## గజ్వేల్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముట్టడి

(మొదటి పేజీ తరువాయి)

నేతలు ముట్టడించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫొటో పెట్టడంపై వివా దం రేగింది. ఆగ్రహించిన బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేపట్టారు. దీంతో శనివారం పట్టణంలో ఉద్రిక్తత నెలకొంది. డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రధాన రహదారి గుండా కేసీఆర్ క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించి లోపలికి ప్రవేశించారు. ఈ సందర్భంగా కార్యాలయం ప్రధాన ద్వారం అద్దాలు పగిలిపోయాయి. కాంగ్రెస్ శ్రేణులు వారి వెంట తెచ్చుకున్న రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని అక్కడ పెట్టి కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గజ్వేల్ సమస్యలను పట్టించుకోని కేసీఆర్‌కు ఒక్క నిమిషం కూడా పదవిలో కొనసాగే అర్హత లేదంటూ ఆంక్షారెడ్డి ధ్వజమెత్తారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని కాంగ్రెస్ శ్రేణులను అక్కడి నుంచి పంపించారు. సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి అక్కడికి చేరుకొని కాంగ్రెస్ వైఖరిపై విరుచుకుపడ్డారు. అనంతరం బీఆర్ఎస్ శ్రేణులతో ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ నేతలపై ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ నేతలు క్యాంపు కార్యాలయంలో రేవంత్‌రెడ్డి ఫొటోను తొలగించారు. ఈ సందర్భంగా కేసీఆర్ కార్యాలయం వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

# అమెరికాకు చావు దెబ్బ!..

ఎన్నడూ లేనివిధంగా అతి పెద్ద ఆర్థిక, ఆయుధ నష్టం సంభవించింది. ఈ యుద్ధంలో ఆరేడు శక్తిమంతమైన విమానాలు, రాడార్లను కోల్పోయిన అమెరికాడ శుక్రవారం తాజాగా మరో రెండు యుద్ధ విమానాలను కోల్పోయింది. అలాగే ఆ దేశానికి చెందిన రెండు బ్లాక్‌హాక్ హెలికాప్టర్లను ఇరాన్ కూల్చివేసింది. అమెరికా విమాన వాహక నౌకకు కూడా నష్టం కలిగించింది. మొత్తం మీద అమెరికాకు రూ.వేల కోట్ల నష్టం ఏర్పడింది.అసలు ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా చేసిన వ్యూహరచన పూర్తిగా విఫలమైందని యుద్ధ నిపుణులు అంటున్నారు. ఎప్పుడూ ఇరాన్ పాలనను మార్చుదామనే అమెరికా లక్ష్యంగా పెట్టుకుంది తప్ప, హొర్ముజ్ జల సంధిని ఇరాన్ ఆధీనంలోకి తీసుకొంటుందని, గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు చేస్తుందని యూఎస్ అస్సలు ఊహించలేదని వారు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఇజ్రాయెల్ ఒత్తిడితో యుద్ధంలోకి ఆదరా బాదరాగా అడుగుపెట్టిన అమెరికాకు ఇప్పుడు యుద్ధం నుంచి బయటపడే 'ఎగ్జిట్ ప్లాన్' లేక ఎంగిలిలో పడ్డ ఈగలా గిలగిలా కొట్టుకుంటున్నది.అయినప్పటికీ ఆడంబర ప్రకటనలు చేస్తూ తన బెదిరింపులతో శత్రు దేశానికి లొంగదీసుకోవడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. 'ఇరాన్‌ను అమెరికా ఓడించి పూర్తిగా నాశనం చేసింది. పనిని పూర్తి చేయబోతున్నాం. ఈ పనిని మేం అత్యంత వేగంగా ముగించబోతున్నాం' అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన రెండు రోజులకే అగ్రరాజ్యానికి భారీ దెబ్బ తగలడం విశేషం.



**ఇది యుద్ధం: ట్రంప్**

తమ విమానం కూల్చివేత, సెర్చ్ ఆపరేషన్ గురించి చర్చించడానికి వ్యాఖ్యానించడానికి అమెరికా అధ్యక్షుడు తిరస్కరించారు. ఎన్‌బీసీ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ జరిగిన ఘటనలు ఇరాన్‌తో చర్చలకు ఆటంకం కావని అంటూ 'ఇది యుద్ధం' అని వ్యాఖ్యానించారు. మరోవైపు యూఎస్‌కు చెందిన ఏ-10 విమానాన్ని పర్షియన్ గల్ఫ్‌లో తమ రక్షణ దళాలు కూల్చివేశాయని ఇరాన్ ప్రకటించింది. అయితే ఈ విమానం కూలిపోయిందా, లేక కూల్చివేశారా అన్న విషయంపై స్పష్టత లేదని పేరు తెలపడానికి ఇష్టపడని ఒక యూఎస్ అధికారి పేర్కొన్నారు.అలాగే అది ఎక్కడ కూలింది, అందులోని సిబ్బంది పరిస్థితిపై కూడా సమాచారం లేదని అన్నారు. కాగా, ఒక వైపు ఇరాన్ నావిక, వైమానిక దళాలను పూర్తిగా ధ్వంసం చేసామంటూ అగ్రరాజ్యం ప్రకటిస్తుండగా శుక్రవారం ఇరాన్ అటు అమెరికా విమానాలపై ఇటు గల్ఫ్‌లోని చమురు శుద్ధి క్షేత్రంపై దాడులు చేయడమే కాక, ఇజ్రాయెల్‌లోని మొస్సాద్ హెడ్ క్వార్టర్స్‌ను ధ్వంసం చేయడం అందరినీ ఆశ్చర్యపరుస్తున్నది.

## మందమర్రి లో రన్ ఫర్ జీసస్ విజయోత్సవ ర్యాలీ



**మందమర్రి టౌన్ ఏప్రిల్ 04 క్రైమ్ మిర్రర్:** మందమర్రి పట్టణం షాలోమ్ పాస్టర్ ఫెలోషిప్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని శనివారం స్థానిక దొర్ల బంగ్లా నుండి ప్రారంభమై పట్టణంలో పలు విధులలో సాగుతూ పాత బస్టాండ్ వద్ద గల ఫ్లైఓవర్ బ్రిడ్జి నందు ముగించామని పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు ఏలీయా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని క్రైస్తవులు,పాస్టర్ల ఆధ్వర్యంలో ఈ విజయోత్సవ కార్యక్రమం నిర్వహించామన్నారు.క్రీస్తు ప్రపంచమానవాళి కొరకు సిలువలో ప్రాణం విడిచి తిరిగి మృత్యుంజయుడై లేచాడని తెలియజేయుటకు,సమాజ ఐక్యతను తెలియజెప్పుటకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమము నిర్వహించామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దైవజనులు జాన్ ప్రసాద్,ఆనంద్, విజయ్,జూపక సాల్మోన్,జెర్మీయా,ఉపేందర్ సాల్మోన్ తదితరులు పాల్గొన్నారు.

## మూసీ బాధితులకు అండగా బీఆర్ఎస్వీ



గండిపేట(క్రైం మిర్రర్): మూసీ పేరుతో కాంగ్రెస్ సర్కార్ లక్ష్మన్నర కోట్ల స్కాంకు వ్యతిరేకంగా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదర్షాకోట్ కేంద్రీయ విహార్ సమీపంలో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం బఫర్ జోన్ అంటూ ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్న కాలనీలలో పర్యటించారు. ఈ నేపథ్యంలో ఇంటింటికి స్టిక్కర్లను అంటిస్తూ బీఆర్ఎస్వీ బాధితులకు అండగా నిలుస్తుందని మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి లక్షన్నర కోట్ల స్కాంకు పాల్పడుతున్నారని, ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకోని తీరుతామని, ప్రజాధనాన్ని వధాకానీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ బిఆర్ఎస్ అధ్యక్షులు నాగరాజు, యాదగిరి భాస్కర్, బిఆర్ఎస్వి విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు....



## జీవహింసను వదిలేసి ప్రకృతి పరంగా లభించే శాఖాహార ఆహారం తీసుకోవాలి



గండిపేట(క్రైం మిర్రర్):బ్రహ్మర్షి పితామహ పత్రీజీ దివ్య ఆశీస్సులతో పిరమిడ్ స్పిరిచవల్ సొసైటీ ఆధ్వర్యంలో పీరంచెరువు, గంధంగూడ తదితర ప్రాంతాల్లో శాఖాహార ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ శాఖాహార ర్యాలీలో సుమారు 200 మందికి పైగా ధ్యానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ మానవులు జీవహింసను వదిలేసి ప్రకృతి పరంగా లభించే శాఖాహార ఆహారమే తీసుకోవడమే ఆరోగ్యకరమని తెలిపారు. ప్రపంచ దేశాలకు భారతదేశం ఆధ్యాత్మిక నిలయంగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరు సహజంగా జరిగేశ్వాస పైన ధ్యాస పెట్టి ధ్యానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో మాంసాహారం వద్దు శాఖాహారం ముద్దు అహింస అంటే శాఖాహారం హింస అంటే మత్యాహారం ధ్యానం చేయడం ఆరోగ్యంగా ఉండండి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 ఆదివారం 5-4-2026


# జీవన మంత్రం: సింప్లిసిటీ!

**జీవన ప్రయాణంలో మనిషి నిరంతరం ఒక అన్వేషణలో ఉంటాడు. అది ధనం కోసమో, ధాన్యం కోసమో కాదు కేవలం సంతోషం కోసం. కానీ, ఆ సంతోషం ఎక్కడ ఉంది? ఐదు నక్షత్రాల హోటల్ మెనూలో ఉందా లేక అమ్మ చేతి గోరుముద్దలో ఉందా? ఆకాశహర్మ్యాల పై అంతస్తులో ఉందా లేక పచ్చని చెట్టు నీడన పరుచుకున్న చల్లని గాలిలో ఉందా? ఈ ప్రశ్న నేటి ఆధునిక మానవుడిని వెంటాడుతున్న ఒక మిలియన్ డాలర్ల ప్రశ్న. ఒకప్పుడు మన పెద్దలు సూర్యోదయంతో పాటే నిద్రలేచి, వేపపుల్లతో పళ్ళు తోముకుంటూ, పక్షుల కిలకిలారావాల మధ్య ఒక కప్పు కాఫీ తాగుతూ ముసిముసి నవ్వులు చిందించేవారు.**

అప్పుడు అరచేతిలో అద్భుతాలు చేసే స్మార్ట్‌ఫోన్‌లు లేవు, అరక్షణంలో వినోదాన్ని పంచే ఓటిటి ప్లాట్‌ఫారమ్‌లు లేవు. అయినప్పటికీ, వారి కళ్ళలో ఒక అనిర్వచనీయమైన తృప్తి, గుండె లోతుల్లో ఒక స్వచ్ఛమైన ప్రశాంతత గోచరించేది.మరి నేడు? మన చుట్టూ అన్నీ సౌకర్యాలే. సెంట్రల్ ఏసీ గదులు, ఖరీదైన కార్లు, బ్రాండెడ్ వస్త్రాలు, విదేశీ విహారయాత్రలు ఇలా భౌతికవాద ప్రపంచం మన ముందు ఒక స్వర్గాన్ని కాదు. సరళత అంటే మన అవసరాలను గుర్తించడం, అనవసరమైన ఆడంబరాలను నిరాకరించడం. ఉన్నదానితో సంతృప్తి చెందడం కాదు, ఉన్నదానిని ఆనందంగా అనుభవించడం.

ఒక్కసారి ఆలోచించండి, తిరుమల గిరుల పైన ఉదయించే సూర్యుడిని చూసినప్పుడు లేదా కడలి తరంగాల హోరును విన్నప్పుడు కలిగే అనుభూతికి ఏ ధనవంతుడైనా వెల కట్టగలడా? దానికి ఏ టికెట్ అవసరం లేదు. వర్షం పడుతున్నప్పుడు మట్టి నుండి వచ్చే ఆ సువాసనను ఆస్వాదించడానికి ఐదు నక్షత్రాల హోటల్ సభ్యత్వం అక్కరలేదు. పసిపాప నిష్కల్మషమైన నవ్వు చూసినప్పుడు మన మనసులో కలిగే ఆ తరంగం అది అద్భుతం. మహాత్మా గాంధీ గారు ఒక సందర్భంలో అద్భుతమైన మాట చెప్పారు.ఆనందం మనం ఏం కలిగి ఉన్నామనే దానిపై ఆధారపడదు, మనం ఎలా ఉన్నామనే దానిపై ఆధారపడుతుంది. బాహ్య ప్రపంచంలోని వస్తువులు మనకు సౌకర్యాన్ని ఇస్తాయి కానీ, సంతోషాన్ని ఇవ్వలేవు. శాంతి లేని ఐశ్వర్యం ఒక బంగారు పంజరం లాంటిది.హార్వర్డ్ విశ్వవిద్యాలయం దాదాపు 85 ఏళ్ళ పాటు నిర్వహించిన "అడల్ట్ డెవలప్‌మెంట్ స్టడీ" ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘమైన పరిశోధనలలో మన మనసుకు నచ్చినప్పుడే సాధ్యమవుతుంది.మన తెలుగు సంస్కృతి పునాదులే సరళతపై నిర్మితమయ్యాయి. సంతోషమే సగం బలం అని మన పెద్దలు ఊరకే అనలేదు. వేమన పద్యాల్లోని నిగూఢార్థం గమనిస్తే, ఆడంబరం లేని జీవితమే ఆదర్శమని బోధిస్తుంది.అల్పుడెపుడు బల్కు ఆడంబరముగాను, సజ్జనుండు బల్కు చల్లగాను.అన్న వేమన వాక్కు నేటికీ శిరోధార్యం. తక్కువతో ఎక్కువ జీవించడం మన వారసత్వం. బమ్మెర పోతన వంటి మహాకవులు రాజభోగాలను తిరస్కరించి, హలంతో పొలాన్ని దున్నుతూ, కలంతో భాగవతాన్ని లిఖించి ధన్యులయ్యారు. వారి రచనల్లో ఉన్న మాధుర్యం, ఆ సరళత వల్లే నేటికీ మన గుండెల్లో సజీవంగా ఉంది.నేటి తరం సోషల్ మీడియాలో పర్ఫెక్ట్ లైఫ్ ప్రదర్శించే క్రమంలో తీవ్రమైన ఒంటరితనానికి గురవుతోంది. ప్రపంచమంతా కనెక్ట్ అయి ఉన్నాం అనుకుంటాం కానీ, పక్కన ఉన్న మనిషితో మనసు విప్పి మాట్లాడలేకపోతున్నాం. ఈ క్రమంలో మనం జపాన్ తత్వశాస్త్రమైన "ఇకిగాయ్" (Ikigai) గురించి తెలుసుకోవాలి. ఇకిగాయ్ అంటే జీవన పరమార్థం . మీకు ఇష్టమైన పని.మీరు ప్రావీణ్యం ఉన్న పని.ప్రపంచానికి అవసరమైన పని.మీకు ఆదాయాన్నిచ్చే

ఆవిష్కరించింది. కానీ, అంతా ఉన్నా ఎక్కడో ఒక వెలితి. గుండె గూటిలో ఏదో తెలియని అశాంతి. మీరు నిజంగా సంతోషంగా ఉన్నారా? అని ఎవరైనా ప్రశ్నిస్తే, సమాధానం చెప్పడానికి పెదవులు తడబడుతున్నాయి. ఇక్కడే అసలు చిక్కు వచ్చి పడింది. నిజమైన సంతోషం అనేది జీవితాన్ని సరళంగా (ాఆఎజూశ్రీఱఛిఱ్‌వ) ఉంచుకోవడంలో ఉందా, లేక ఆధునిక పోకడల సంక్లిష్టతలో (జశీఎజూశ్రీవఞఱ్‌వ) ఉందా?నేటి కాలంలో మనం జీవితాన్ని ఒక నిరంతర పందెంలా మార్చుకున్నాం. ఉదయం కళ్ళు తెరవగానే ప్రశాంతతకు బదులు ఒత్తిడి మనల్ని పలకరిస్తుంది. ఏ మెయిల్ వచ్చింది? ఏ ప్రాజెక్ట్ డెడ్ లైన్ దగ్గర పడింది? ఈ నెల ఈఎంఐ (EMI) ఎలా కట్టాలి? పిల్లల స్కూల్ ఫీజుల సంగతేంటి? వీటన్నింటికీ తోడు సోషల్ మీడియా అనే ఒక వర్చువల్ ప్రపంచం మనల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన ఫోటోకి ఎన్ని లైకులు వచ్చాయి? మన స్టేటస్‌ను ఎందరు చూశారు? పక్కవాడు కొత్త కారు కొంటే మన గుండెల్లో ఎందుకు రైళ్ళు పరిగెడుతున్నాయి? ఈ ఆలోచనలన్నీ మనిషిని ఒక అశాంతి నిలయంగా మార్చేశాయి.ఆర్థిక శాస్త్రవేత్తలు మరియు మనస్తత్వవేత్తలు వివరించే "హెడోనిక్ ట్రెడ్‌మిల్" (Hedonic Treadmill) సిద్ధాంతం ఇక్కడ అక్షరాలా నిజమవుతోంది. మనిషి ఏదైనా కొత్త వస్తువును లేదా విజయాన్ని సాధించినప్పుడు తాత్కాలికంగా ఎంతో సంతోషిస్తాడు. కానీ, కొద్ది రోజుల్లోనే ఆ సంతోషం అలవాటైపోయి, మళ్ళీ పాత స్థితికి చేరుకుంటాడు. అప్పుడు అంతకంటే పెద్దది, అంతకంటే ఖరీదైనది కావాలని కోరుకుంటాడు. ఈ పరుగు ఎప్పటికీ ముగియదు. మనం సంతోషం కోసం సంతోషాన్ని తాకట్టు పెట్టి పరుగులు తీస్తున్నామా అనిపించక మానదు. సంక్లిష్టత పెరిగేకొద్దీ, మనిషి తన సొంత అస్తిత్వాన్ని కోల్పోయి, కేవలం ఒక యంత్రంలా మారిపోతున్నాడు.సరళత అంటే పేదరికం కాదు, అలాగే అన్నింటినీ వదిలేసి అడవులకు వెళ్ళిపోవడం అంతకంటే



ఒకటి. ఈ అధ్యయనంలో తేలిన పచ్చి నిజం ఏమిటంటే మనిషి సంతోషానికి, ఆయురారోగ్యాలకు ప్రధాన కారణం డబ్బు, పేరు, ప్రతిష్టలు కాదు. కేవలం నాణ్యమైన సంబంధాలు (Quality Relationships). ఎవరికైతే ఆత్మీయులు ఉంటారో, ఎవరైతే ఇతరులతో ప్రేమను పంచుకుంటారో, వారు అత్యధిక కాలం సంతోషంగా జీవిస్తున్నారని తేలింది. ఈ సంబంధాలు సరళంగా, నిష్కపటంగా ఉన్న చోటే వర్ధిల్లుతాయి. సంక్లిష్టమైన మనస్తత్వాలు, అహకారాలు ఉన్నచోట బంధాలు పేకమేడల్లా కూలిపోతాయి.అలాగే, పాజిటివ్ సైకాలజీ పితామహుడు మార్టిన్ సెలిగ్‌మ్యాన్ ప్రకారం, మనిషికి "ఫ్లో" (Flow) అనే స్థితిలో అత్యున్నత ఆనందం కలుగుతుంది. అంటే, ఒక పనిలో తన్మయత్వంతో నిమగ్నమవ్వడం. ఇది మనం చేసే పని సరళంగా ఉండి, పని. ఈ నాలుగింటి కలయికే ఇకిగాయ్. ఇది చాలా సరళమైన సూత్రం. మన జీవితంలో ఈ సమతుల్యత సాధిస్తే, సంక్లిష్టతలు తొలగిపోయి సంతోషం సిద్ధిస్తుంది.అయితే, సంక్లిష్టత అంటే కేవలం చెడు అని భావించకూడదు. మానవ నాగరికత వికాసానికి, మేధో సంపత్తికి సంక్లిష్టమైన సవాళ్ళు అవసరం. ఒక శాస్త్రవేత్త ఏళ్ళ తరబడి చేసే ప్రయోగం, ఒక ఇంజనీర్ నిర్మించే అద్భుత కట్టడం వెనుక ఎంతో సంక్లిష్టత ఉంటుంది. కానీ ఆ సంక్లిష్టతలో సృజనాత్మకత ఉన్నప్పుడు అది ఆనందాన్ని ఇస్తుంది. సమస్య ఎక్కడ వస్తుందంటే, బాహ్య ప్రపంచం మనపై రుద్దే అనవసరపు పోలికలు, ఒత్తిడి వల్ల కలిగే సంక్లిష్టత మనల్ని కుంగదీస్తుంది. అందుకే, స్వేచ్ఛగా ఎంచుకున్న కష్టమైన లక్ష్యమైనా లేదా ఇష్టంగా స్వీకరించిన సరళమైన జీవితమైనా సరే... మనసులో ప్రశాంతత ఉంటే రెండూ అద్భుతమే.ఈ అక్షర యానం ముగించే ముందు ఒక్క క్షణం కళ్ళు మూసుకుని ఆలోచించండి. గత వారం రోజుల్లో మీరు మనస్ఫూర్తిగా నవ్వుకున్న సందర్భం ఏది? అది ఖచ్చితంగా ఏదో ఒక చిన్న విషయమే అయి ఉంటుంది. పాత స్నేహితుడి పలకరింపు, ఆకలితో ఉన్న జీవికి పెట్టిన అన్నం, లేదా చల్లని సాయంత్రం వేళ ఏకాంతంగా విన్న పాట. ఈ క్షణాలన్నీ అత్యంత సరళమైనవి. వీటికి హోదా అక్కరలేదు, బ్యాంక్ బ్యాలెన్స్ అవసరం లేదు.నిజమైన సంతోషం అనేది ఒక గమ్యం కాదు, అది ఒక ప్రయాణం. అది మన బయట ఎక్కడో లేదు, మన లోపలే నిద్రాణమై ఉంది. దానిని మేల్కొల్పడానికి మనం చేయవలసిందల్లా ఒక్కటే అనవసరమైన పరుగును ఆపి, మన చుట్టూ ఉన్న చిన్న చిన్న అద్భుతాలను గమనించడం. జీవితాన్ని సంక్లిష్టతల నుండి సరళత వైపు మళ్ళించడం. అప్పుడే మన జీవితం ఒక పరిమళించే సుమమై, అందరికీ ఆనందాన్ని పంచుతుంది.

**డా .సూర్యదేవర రామకృష్ణ ,**
**9490754169**



## ఏక్ మామిడిలో హజ్రత్ సయ్యద్ షా సాహెబ్ హుస్సేన్ ఖాద్రి జాతర ఉత్సవాలు

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఏక్ మామిడి గ్రామంలో మూడు రోజుల పాటు ఉర్స్ జాతర ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని మజీద్ సదర్ కమిటీ గౌరవఅధ్యక్షులు రఫీ అన్నారు.శనివారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఏక్ మామిడి గ్రామంలో హజ్రత్ సయ్యద్ షా సాహెబ్ హుస్సేన్ ఖాద్రి జాతర ఉత్సవాలు నేటి నుండి ప్రారంభం కావడం జరిగిందన్నారు. మూడు రోజులుగా జరిగే ఉత్సవాలలో మొదటి రోజు రాత్రి 8 గంటల నుండి 12 గంటల వరకు గంధం తీయడం జరుగుతుందన్నారురెండవ రోజు రాత్రి తొమ్మిది గంటల నుండి తెల్లవారుజామున వరకు కావాలి నిర్వహించడం జరుగుతుందని,మూడవరోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ఎస్.కె సలావుద్దీన్, ఉపాధ్యక్షులు సర్వర్, సెక్రెటరీ ఎండి తహర్ పాషా, జాయింట్ సెక్రెటరీ ఎస్.కె షకిల్, క్యాషియర్ సద్దాం హుస్సేన్, జైంట్ క్యాషియర్ ఎస్.కె ఆసిఫ్, జాయింట్ క్యాషియర్ ఎస్.కె షఫీ, ఎస్కే షాబుద్దీన్, ఎండి జాకీర్ హుస్సేన్, ఎండి సాజిద్ పాషా, ఎస్కే సలీం, ఎండి యూనిస్ ఖాన్, ఎండి హమీద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ప్రజలు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 04:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని వివిధ హోటళ్లలో మరియు ప్రజలు ఎక్కువగా చేరే ప్రదేశాల్లో కొంతమంది యువత ధూమపానం చేస్తూ చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారని సమాచారం అందింది.యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ధూమపానం, మద్యపానం, డ్రగ్స్ మరియు ఇతర మదకద్రవ్యాల వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆత్మకూరు(ఎం)గ్రామ సర్పంచిగా హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు సహకరించాలి.మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మార్చేందుకు యువత ముందుకు రావాలని కోరుతున్నాననీ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

క్రైమ్ మిర్రర్
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా, మండలవారీగా, షాద్నగర్ , కేశంపేట, కడ్తాల్, కందుకూరు, కొత్తూరు, తలకొండపల్లి అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈక్రింది నెంబరుకు సంప్రదించగలరు.
Email ID: crimemirrorts@gmail.com
9393 44 6188

## మహారాష్ట్రను కుదిపేస్తున్న 'కెప్టెన్ బాబా'.. వందల కోట్ల ఆస్తులు, 150 మంది బాధితులు?



మహారాష్ట్రలో 'కెప్టెన్ బాబా'గా పేరొందిన దొంగస్వామి అశోక్ కారత్ అకృత్యాలు తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. జ్యోతిష్యం, పూజల పేరుతో మహిళలపై లైంగిక దాడులకు పాల్పడటం, భక్తులను మోసగించి వందల కోట్లు కూడబెట్టడం వంటి తీవ్ర ఆరోపణలతో అరెస్టయిన అతడిని, నాసిక్ కోర్టు ఏప్రిల్ 14 వరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపింది.కుటుంబ సమస్యలతో తన వద్దకు వచ్చే మహిళలకు తీర్థం పేరుతో మత్తుమందు ఇచ్చి, వారు స్పృహ కోల్పోయాక అత్యాచారం చేసేవాడని బాధితులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, పనికిరాని చింతగింజలను మంత్రించిన రాళ్లుగా నమ్మించి కిలోకు లక్ష రూపాయలకు, సాధారణ తేనెను పవిత్రమైనదిగా చెప్పి కిలోకు రూ.9 లక్షలకు విక్రయించేవాడు. భక్తులను నమ్మించేందుకు 20 అడుగుల రిమోట్ కంట్రోల్ పామును కూడా ఉపయోగించినట్లు దర్యాప్తులో తేలింది.ఈ కేసు తీవ్రత దృష్ట్యా మహారాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు అశోక్ కారత్‌పై 8 అత్యాచారం కేసులు, 2 మోసం కేసులు సహా మొత్తం 10 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** అలుగునూరు ప్రాథమిక పాఠశాలను శనివారం గ్రామ సర్పంచ్ కాస నరేందర్ యాదవ్ సందర్శించారు ఈ సందర్భంగా పాఠశాలలో బోధన విధానాన్ని, విద్యార్థుల హాజరును, మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి చదువుల పురోగతిని తెలుసుకున్నారు.ఉపాధ్యాయులతో సమావేశమై నాణ్యమైన విద్య అందించటానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు. పోటీ పరీక్షలతో పాటు నవోదయ గురుకుల సీట్లను విద్యార్థులు సాధించే విధంగా ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తున్నారని అన్నారు.విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవ్వాలని, మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రోత్సహించారు.ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్య ఉందని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పు నాగయ్య, ఉప సర్పంచ్ గోరంట్ల వెంకన్న, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## చంద్ర దేవన్ హాస్పిటల్ ప్రారంభించిన ..తంబూరి దయాకర్ రెడ్డి

### వివి పాలెం లో హాస్పటల్ ప్రారంభించటం శుభ పరిణామం : ఖమ్మం మార్కెట్ చైర్మన్ హనుమంతరావు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వి వెంకటయపాలెం గ్రామంలో నూతన కలెక్టరేట్ సమీపంలో డాక్టర్ బి లాలు బాబు (ఎండి జనరల్ ఫిజీషియన్ ) ఆధ్వర్యంలో చంద్ర దేవన్ జనరల్ హాస్పిటల్ ను మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మంచి వైద్య సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యార్లగడ్డ హనుమంతరావు పాల్గొని మాట్లాడుతూ సొంత గ్రామంలో హాస్పటల్ ప్రారంభించటం శుభపరిణామం అని నాణ్యమైన వైద్య సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. డాక్టర్ బి లాలు బాబు (ఎం డి జనరల్ ఫిజీషియన్) మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని సంకల్పంతో హాస్పిటల్ ను ప్రారంభించమన్నారుఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు బోడ బెజు బానోత్ బచ్చారావ్ నాయుడు శ్రీను భూక్యా గోపి కూతుంబాక నరేష్ దానయ్య మాలోత్ రమేష్ బానోత్ కిమా డాక్టర్ లాలు బాబు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియా ప్రేమలు... బలి పీఠంపై ప్రాణాలు !


## డిజిటల్ పరిచయాలు -- నమ్మకం పేరుతో వంచనలా ?

## ప్రేమ పేరిట పెళ్లిళ్లు... తర్వాత మోసాలు, హింస, హత్యలు...

## ఇటీవల వరుస ఘటనలు సమాజానికి మోగిస్తున్న ప్రమాద ఘంటికలు!

**హైదరాబాద్,ఏప్రిల్ 04(క్రైమ్ మిర్రర్):** అరచేతిలో ఉండే స్మార్ట్‌ఫోన్ లోకాన్నంతటినీ మన కళ్లముందుకు తెస్తోంది. కానీ, అదే ఫోన్లో మొదలవుతున్న కొన్ని పరిచయాలు మనుషుల ప్రాణాలను బలితీసుకుంటున్నాయి. ఒకప్పుడు బంధాలు కుటుంబాల పర్యవేక్షణలో, నైతిక విలువల మధ్య ఏర్పడేవి. కానీ ఇప్పుడు 'క్లిక్' చేస్తే పరిచయం.. 'లైక్' కొడితే ప్రేమ.. అన్నట్లుగా బంధాల తీరు మారిపోయింది.

- ఈ డిజిటల్ వేగం వెనుక ఒక భయంకరమైన నిజం దాగి ఉంది. అందమైన మాటలు, ఆకర్షణీయమైన ఫోటోలతో కూడిన ప్రొఫైళ్ల వెనుక క్రూరమైన మనస్తత్వాలు పొంచి ఉన్నాయి. ప్రేమ అనే ముసుగు వేసుకుని ఉన్మాదులు వేట సాగిస్తున్నారు. తెలియని వ్యక్తిని గుడ్డిగా నమ్మడం వల్ల, ఆ నమ్మకమే ప్రాణాల మీదకు తెచ్చే ముప్పుగా మారుతోంది.
- వరుస ఘటనలు.. మోగిస్తున్న ప్రమాద ఘంటికలు
- ఇటీవల చోటుచేసుకున్న కొన్ని దారుణ సంఘటనలు చూస్తుంటే ఆన్‌లైన్ బంధాల పట్ల యువత ఎంత అప్రమత్తంగా ఉండాలో అర్థమవుతోంది.
- కరీంనగర్ వైష్ణవి ఉదంతం: ఇన్స్టాగ్రామ్‌లో పరిచయమైన వ్యక్తిని నమ్మి ప్రేమించి పెళ్లి చేసుకున్న వైష్ణవి, వివాహం తర్వాత తన భర్త , అతని తరుపు వాళ్ళ నిజస్వరూపాన్ని చూసి నివ్వెరపోయింది. ప్రేమను కాస్తా కట్న దాహంగా మార్చుకున్న ఆ కిరాతకుడు, అదనపు కట్నం కోసం ఆమెను వేధించి చివరికి ప్రాణాలు తీశాడు. ఇది కేవలం హత్య కాదు, ఒక అమాయకపు అమ్మాయిని నమ్మించి వంచించిన దారుణం..
- విశాఖలో మౌనిక హత్య: డేటింగ్ యాప్ ద్వారా ఒక వివాహితుడితో పరిచయం పెంచుకున్న మౌనిక, ఆ పరిచయమే తన మరణానికి దారితీస్తుందని ఊహించలేదు. ఆమెను నమ్మించి పిలిపించి అత్యంత క్రూరంగా అంతమొందించడం అనైతిక సంబంధాలు ఎంత దారుణంగా ఉంటాయో





తెలియచేస్తూ డిజిటల్ పరిచయాలలోని భయానక కోణాన్ని చూపిస్తోంది.

- మియాపూర్ ఇషికా యాదవ్ ఆత్మహత్య: ఐదేళ్ల పాటు ఫేస్‌బుక్‌లో ప్రేమించుకుని, పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఇషికా యాదవ్ కథ విషాదాంతమైంది. పెళ్లయిన కేవలం 50 రోజులకే కట్న పిశాచి ఆమెను బలితీసుకుంది. భర్త నీరజ్ బన్సాల్ పెట్టిన శారీరక, మానసిక వేధింపులు భరించలేక ఆ యువతి ఫ్యాన్‌కు వేలాడింది.

**డిజిటల్ ప్రేమ:** ఎక్కడ తప్పు జరుగుతోంది?

**ఫోటో చూసి మోసం :** సోషల్ మీడియాలో కనిపించే అందమైన ఫోటోలు, మంచి మాటలు చూసి నమ్మేస్తున్నాం. కానీ, ఆ ముసుగు వెనుక ఉన్న 'మృగాన్ని' గుర్తించలేకపోతున్నాం.

**చాటింగ్ వెనక చీటింగ్:** కొద్దిరోజుల పరిచయం, ఫోన్ కాల్స్ మాత్రమే జీవితం అనుకోవడం పెద్ద తప్పు. ఆ క్షణిక ఆకర్షణే ప్రాణాల మీదకు తెస్తోంది.

**కన్నవాలిని కాదని..:** కొత్తగా పరిచయమైన వారి కోసం కన్నవారిని దూరం చేసుకుంటున్నాం. మోసపోయామని తెలిసేసరికి, బాధ చెప్పుకోవడానికి కూడా ఎవరూ మిగలడం లేదు.

**జీవితం మీది.. జాగ్రత్తగా ఉండాల్సింది మీరే !**

**గుడ్డిగా నమ్మకండి:** ముఖం చూడని వ్యక్తులకు ఫోటోలు, పర్సనల్ విషయాలు పంపకండి. ఆన్‌లైన్‌లో కనిపించేదంతా నిజం కాదు.

**డబ్బు అడిగితే అది ప్రేమ కాదు:** ప్రేమ పేరుతో డబ్బు గానీ, నగలు గానీ అడుగుతున్నారంటే.. వారు మిమ్మల్ని ప్రేమిస్తున్నట్లు కాదు, వాడుకుంటున్నట్లు లెక్క. అక్కడే దూరంగా జరగండి.

**అమ్మానాన్నలకు చెప్పండి:** ఏదైనా కొత్త పరిచయం ఏర్పడినప్పుడు ఇంట్లో చెప్పడానికి భయపడకండి. మీ అమ్మానాన్నల కంటే మీ క్షేమాన్ని కోరుకునే వారు ఎవరూ ఉండరు. పెద్దలకు తెలిస్తేనే మనకు రక్షణ.

**మేల్కొందాం.. ప్రాణాలను కాపాడుకుందాం!**

- సాంకేతికత మనుషులను కలపాలి కానీ, ప్రాణాలను తీయకూడదు. సోషల్ మీడియా ప్రపంచం చూడటానికి రంగులమయంగా ఉన్నా, దాని వెనుక ప్రమాదకరమైన మలుపులు ఉన్నాయి. "పరిచయం ఒక్కటే ప్రామాణికం కాదు.. నమ్మకం కంటే ముందు జాగ్రత్త ముఖ్యం." ఒక్క క్షణం ఆలోచన, చిన్నపాటి అప్రమత్తత మన జీవితాలను కాపాడుతాయి. ప్రాణం పోయాక కన్నీరు కార్చడం కంటే, ప్రాణం ఉండగానే మేల్కొనడం ఉత్తమం. ప్రేమ పేరిట జరుగుతున్న ఈ వికృత క్రీడకు యువత స్వస్తి పలకాలి. అందమైన భవిష్యత్తును అపరిచితుల చేతుల్లో పెట్టకండి. మీ ప్రాణం మీ కుటుంబానికి వెలకట్టలేనిది.. దాన్ని డిజిటల్ వాయలో బలి చేయకండి!

**జి. అజయ్ కుమార్**

# ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలి : జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిజాయితీగా పనిచేయడం సంతృప్తిని కలిగిస్తుందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీఅన్నారు. శనివారం వికారాబాద్ జిల్లాలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి 11 నెలల శిక్షణ కాలాన్ని పూర్తి చేసుకొని వెళ్తున్న క్రమంలో జిల్లా యంత్రాంగం వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిజాయితీగా పనిచేయడం సంతృప్తిని కలిగిస్తుందన్నారు. హర్ష్ చౌదరి ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ గా 11 నెలల పాటు వివిధ శాఖల్లో ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని కలెక్టర్ అన్నారు. మారుమూల మండలం దౌల్తాబాద్ తహసిల్దారుగా విధులు నిర్వహించే క్రమంలో ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేవిధంగా మౌలిక సదుపాయాలతో పాటు రెవెన్యూ సమస్యల పెండింగ్ లు తగ్గించడంలో అంకితభావంతో పనిచేశారని కలెక్టర్ అన్నారు. తనకు







ఇచ్చిన బాధ్యతలను నిజాయితీగా నిర్వహిస్తూ తన పట్ల నమ్మకాన్ని పెంపొందించుకున్నారని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, సిబ్బంది ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మృదు స్వభావి అని ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా తెలుసుకునే వారని అన్నారు. ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో శిక్షణ కాలం పూర్తిగా విజయవంతం చేసుకోవడానికి కలెక్టర్లు, జిల్లా అధికారులు తోడ్పాటు అందించారన్నారు. జిల్లాలో శిక్షణ కాలం పూర్తి చేసుకోవడం సంతృప్తిని కలిగించిందని అన్నారు. శిక్షణకాలంలో తనకు సహకరించిన అధికారులు,సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు, ఆర్డీఓలు, జిల్లా అధికారులు ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి ని పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఉమా శంకర్ ప్రసాద్,రాజేశ్వరి, డిఆర్ఓ మంగీలాల్, ఆర్డీఓలు వాసు చంద్ర, కె.అనిత, డిఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా అటవీ అధికారి జ్ఞానేశ్వర్, డిటి డబ్ల్యూఓ కమలాకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి నీ కావాల్సిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు

**తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి నీ మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఐక్యవేదిక ఖమ్మం జిల్లా నాయకులు.**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా నాయకులు లక్ష్మాచారి మాట్లాడుతూ ఉద్యమకారుల గురించి అసెంబ్లీలో ఎమ్మెల్సీవిజయశాంతి మాట్లాడడం అభినందనీయం అన్నారు .

సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయని పక్షంలో రాబోయే కాలంలో తగిన ఫలితం అనుభవించక తప్పదని హెచ్చరించారు . గత ప్రభుత్వంలో కూడా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు . అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల యొక్క ఆవేదనను అర్థం చేసుకొని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను గురించి మాట్లాడిన అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి కి ఉద్యమకారుల అందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు . ఇలాగే ప్రతి ఒక రాజకీయ పార్టీ మరియు వివిధ కుల సంఘం నాయకులు గళం విప్పి ఉద్యమకారుల తరపున నిలబడి తమకు న్యాయం జరిగేంతవరకు సహాయ సహకారాలతో పాటు మద్దతు తెలపాలని కోరారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ ల స్కీం లో భాగంగా ఆరోవ గ్యారెంటీగా ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల స్థలం ఇంటి



నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయలను పెన్షన్స్ సౌకర్యంగా కలపిస్తామన్నారు కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినా వాగ్దానాలను నెరవేర్చకపోవడం బాధగా అనిపించిందని ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని ఉద్యమకారులకు ప్రయారిటీ ఇచ్చి ఉంటే గౌరవంగా ఉండేదని అభిప్రాయపడ్డారు . దీనిపై కమిటీ వేస్తామని ప్రభుత్వం చెబుతోందని దాంతో మరింత ఆలస్య మవుతుందని విజయశాంతి తెలిపారు దానిపై ఉద్యమకారులందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తునికిపాటి లక్ష్మణాచారి కుక్క సత్యం బొలికొండ పాపయ్య నంచర్ల లక్ష్మణాచారి మేరీ నాగయ్య వెంకటప్పయ్య మహేష్ భువనగిరి నరసింహారావు సెలవాది ఎల్లమ్మ వెంకటేశ్వర్లు మణికంఠ నాగభూషణం ఉపేందర్ వెంకన్న భద్రయ్య గుమ్మ సీతమ్మ తిగుళ్ల ఈశ్వరమ్మ బుల్లి కొండ వెంకన్న పాల్గొన్నారు .

# పేదలకుభూములు పంచింది చరిత్ర కాంగ్రెస్ పార్టీది

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందుగుల బాలకృష్ణ



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 04(క్రైమ్ మిర్రర్):** సంస్థాన్ నారాయణపురం శివారులలోని సర్వేనెంబర్ 255 లలో విస్తీర్ణం 144.12 ఎకరాలు పోలీసు బెటాలియన్ కేటాయించారని గిరిజనుల భూములపై కాంగ్రెస్ పార్టీ కత్తి పెట్టిందని వార్త పత్రికలలో రావడం విచారకరమని ,గతంలో స్వర్గీయ ఇందిరాగాంధీ ప్రధానమంత్రి గా, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా గిరిజనులకు అడవి హక్కుల చట్టం ద్వారా పట్టాలు పంపిణీ చేసిన చరిత్ర మర్చి పోవద్దని. 1976వ సంవత్సరములో పేద బడుగు బలహీన వర్గాలకు అసైన్మెంట్ కమిటీ ద్వారా 46 మందికి పేద రైతులకు పట్టాలు ఇచ్చి పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని భూములు పంచి ఆనాడు పట్టాలు ఇచ్చి పేదలను ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీ దేనని. పోలీస్ బెటాలియన్ తో పేదల భూములను కాపాడే బాధ్యత స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీసుకుంటారని. న్యాయం చేస్తారని దీనిపై అపోహల కు తావు ఇవ్వరాదని స్వయంగా ఎమ్మెల్యే కలిసి మాట్లాడితే మంచిదని ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు మందుగుల బాలకృష్ణ అన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలపర్తి గ్రామంలో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని శనివారం శివాజీ యూత్ గౌరవాధ్యక్షుడు బొడ్డు వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువత చత్రపతి శివాజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. మహారాష్ట్రలో సాధారణ కుటుంబంలో పుట్టిన శివాజీ స్వశక్తితో ఒక రాజ్యాన్ని స్థాపించి, దేశంలోని బహుజనుల చీకటి బతుకులలో దారి దివిటి అయ్యాడని, స్వరాజ్యంలో రైతులు, స్త్రీలు,గిరిజనలు, సబ్బండ వర్గాలను భాగస్వామ్యం చేసి బహుజన నిర్మాణం ఎలా ఉండాలో శివాజీ పాలన నేటి పాలకులకు ఆదర్శమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చముడాల అనిత నర్సింగ్ యాదవ్ చత్రపతి శివాజీ అధ్యక్షులు శ్యామల కొండల్ రెడ్డి, చత్రపతి శివాజీ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 ఆదివారం 5-4-2026

# గూండా,పోలీసుల రాజ్యాంగ కాంగ్రెస్ పాలన: బాల్క సుమన్

## మెజారిటీ ఉన్నా దౌర్జన్యాలతో అడ్డుకునే కుట్ర.. కోర్టు మొట్టికాయలతోనే ఎన్నిక

## 51 రోజుల 'వనవాసం' తర్వాత క్యాతనపల్లి మున్సిపాలిటీపై ఎగిరిన గులాబీ జెండా

## సింగరేణి కార్మికుల వారసత్వ ఉద్యోగాలు, పట్టాల పంపిణీపై సర్కారు నిర్లక్ష్యం

## మంత్రి ఇంట్లో ముగ్గురికి పదవులు.. నిరుద్యోగులకు మాత్రం 'సున్నా'





**రామకృష్ణాపూర్ ఏప్రిల్ 4 (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గూండా రాజ్యాన్ని నడిపిస్తోందని, పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.శనివారం క్యాతన్‌పల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల అనంతరం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై,స్థానిక మంత్రి వివేక్ వెంకటస్వామిపై విమర్శలు చేశారు.

**కుట్రలు దాటి ధర్మమే గెలిచింది**

క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్,సీపీఐ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉందని బాల్క సుమన్ స్పష్టం చేశారు. "22 వార్డులకు గాను 14 మంది కౌన్సిలర్ల బలం మాకు ఉన్నప్పటికీ, మంత్రి వివేక్ సహా కాంగ్రెస్ నేతలు పోలీసుల సాయంతో అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఫిబ్రవరి 16న జరగాల్సిన ఎన్నికను కుట్రపూరితంగా వాయిదా వేయించి, 51 రోజుల పాటు మా కౌన్సిలర్లను సొంత ఊరికి,కుటుంబాలకు దూరం చేసి 'వనవాసం' చేయించారు.ఉగాది, శ్రీరామనవమి వంటి పండుగలను కూడా ప్రజల మధ్య జరుపుకోనివ్వకుండా చేసిన పాపం ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదే" అని దుయ్యబట్టారు.హైకోర్టు జోక్యంతోనే నేడు ఎన్నిక సాధ్యమైందని,చివరకు ధర్మమే గెలిచిందని ఆయన పేర్కొన్నారు.

**సింగరేణి సమస్యలపై సమరం**

సింగరేణి ప్రాంతంలో ఇళ్లు కట్టుకున్న 2,817 మంది బాధితులు డీడీలు చెల్లించినప్పటికీ,వారికి పట్టాలు ఇవ్వడంలో ప్రభుత్వం కావాలనే జాప్యం చేస్తోందని సుమన్ ఆరోపించారు. గత బీఆర్ఎస్ హయాంలో 16,500 మందికి వారసత్వ ఉద్యోగాలు కల్పించామని గుర్తు చేస్తూ ప్రస్తుత ప్రభుత్వం మెడికల్ బోర్డులు నిర్వహించకపోవడం వల్ల వేలాది మంది కార్మికుల పిల్లలు ఉద్యోగాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే బోర్డులు ఏర్పాటు చేసి అనారోగ్యంతో ఉన్న కార్మికుల స్థానంలో వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**బోగస్ గ్యారెంటీలు - కుటుంబ పాలన**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అన్నీ 'బోగస్' అని ప్రజలకు అర్థమైందని సుమన్ విమర్శించారు. "ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన 45 వేల ఉద్యోగాల హామీ ఏమైంది? రాష్ట్ర యువతకు ఉద్యోగాలు రాలేదు కానీ,మంత్రి వివేక్ ఇంట్లో మాత్రం ముగ్గురికి (మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ) పదవులు వచ్చాయి" అని ఎద్దేవా చేశారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో మున్సిపల్ ఎన్నికల్లో 98 శాతం ఫలితాలు సాధించామని,నేడు కాంగ్రెస్‌కు 40 శాతం ఫలితాలు కూడా రాకపోవడం వారి వైఫల్యానికి నిదర్శనమని,దీనిపై ప్రభుత్వం ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.

**అభివృద్ధికి సహకరిస్తాం.. పోరాటం ఆపం**

"ఎన్నికలు అయిపోయాయి, ఇకనైనా అహాన్ని వీడి అభివృద్ధిపై దృష్టి పెట్టాలి" అని మంత్రికి సూచిస్తూ చెన్నూరు, క్యాతనపల్లి మున్సిపాలిటీలకు చెరో రూ. 200 కోట్లు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు. పాలక వర్గం ఏ పార్టీదైనా ప్రజల సంక్షేమం కోసం తాము సహకరిస్తామని, అయితే కక్ష సాధింపు చర్యలకు దిగితే ఊరుకోబోమని హెచ్చరించారు.ఎన్ని అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపినా, లాఠీచార్జీలు చేసినా భయపడేది లేదని, ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు దివాకర్ రావు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,ఇతర బీఆర్ఎస్,సీపీఐ నాయకులు పాల్గొన్నారు.



# పేద విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు భరోసా కల్పించాలి

## ఫీజు బకాయిల చెల్లింపులో హైకోర్టు తీర్పు సరికాదు

## ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్, తిగుళ్ళ శ్రీనివాస్

**చౌటుప్పల్,ఏప్రిల్ 04,క్రైమ్ మిర్రర్ :** ఫీజు బకాయిలు చెల్లింపు పై హైకోర్టు ఇచ్చిన తీర్పును పునరుద్ధరించాలని, పేద విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్,తీగుళ్ల శ్రీనివాస్ అన్నారు. చౌటుప్పల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో శనివారం సమావేశమును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శి దాసరి ప్రకాష్,తిగుళ్ళ శ్రీనివాస్ లు మాట్లాడుతూ... ఫీజు బకాయిలు చెల్లింపులపై హైకోర్టు ఇచ్చిన తీర్పును పునరుద్ధరించాలని,పేద విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కోరారు. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకోవాలని ప్రభుత్వం చెల్లించిన తర్వాత విద్యార్థులకు. అందించాలనే తీర్పు సరైంది కాదని దానివల్ల విద్యార్థులు చదువుల అభివృద్ధికి గొడ్డలిపెట్టుగా మారే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులకు భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజులను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే విధంగా ఆదేశాలు ఇవ్వకుండా విద్యార్థుల నుంచి వసూలు చేసుకోవాలనే తీర్పు రావడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ఇప్పటికే ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలకు ఫీజు బకాయిలు చెల్లించకపోవడం వల్ల విద్యార్థులకు కళాశాలలు ఎటువంటి ధ్రువపత్రాలను అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు చెల్లింపుల తరువాతే విద్య ధ్రువపత్రాలు చేతికి అందుతాయనే కొండంత ఆశతో ఉన్న విద్యార్థులకు ఈ హైకోర్టు తీర్పు మరింత నిరాశను మిగిలించిందని వాపోయారు. అణగారిన వర్గాల విద్యార్థులు ఇప్పుడిప్పుడే ఉన్నత విద్యను అభ్యసించేందుకు ముందుకు రావడం జరుగుతుందని అన్నారు. ప్రధానంగా ఈ ఫీజులు పొందేవారు విద్యార్థులు రాష్ట్రంలో 14 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు లబ్ధిపొందడం జరుగుతుందన్నారు. ఈ తీర్పు వల్ల విద్యార్థులు మరింత వేధింపులకు గరి కావాల్సిన పరిస్థితి తలెత్తుతుందన్నారు. పేద విద్యార్థుల ఉన్నత విద్యలో రాణించే విధంగా ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్ విడుదల చేసి సమస్యలను పరిష్కరించే విధంగా హైకోర్టు ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు దోనూరి శ్రావణ్, ఇరిగి వరుణ్,మండల నాయకులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోరిపిరాల అంగన్వాడీలో అక్షర అభ్యాసం - ఆరోగ్య లక్ష్మీ కార్యక్రమం



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 04:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మోరిపిరాల గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లో చిన్నారి విద్యార్థులకు అక్షర అభ్యాసం నిర్వహించి గర్భిణీ మహిళలకు, తల్లులకు ఆరోగ్య లక్ష్మీ పౌష్టిక ఆహారాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా మోరిపిరాల గ్రామ సర్పంచ్ ఆంబోజు ధనమ్మ శంకరయ్య హాజరై మాట్లాడుతు ప్రతి చిన్నారిని అంగన్వాడీ వయస్సు రాగానే అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని పిల్లలకు విద్యార్థి దశకు వెళ్లే ముందు ప్లే స్కూల్ ద్వారా విద్య అభ్యసించడానికి మానసికంగా సిద్ధం చేస్తారని, ప్రతి గర్భిణీ మహిళ, చిన్న పిల్లల తల్లులు అంగన్వాడీ సెంటర్లో ఆరోగ్య లక్ష్మీ క్రింద ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టిక ఆహారాన్ని స్వీకరించి జన్మించే శిశువు,జన్మించిన పిల్లలు ఆరోగ్యంగా ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బూడిద గౌరమ్మ, స్థానిక పాఠశాల సైన్స్ టీచర్ సౌమ్య,ఆయా పుట్టల కృష్ణవేణి,గర్భిణీ మహిళలు, తల్లులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు విధిగా ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 04 (క్రైమ్ మిర్రర్) :** ప్రతి ఒక్కరు ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించుకుంటే డాక్టర్ల సలహా ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందరకు సాయిబాబా చౌదరి అన్నారు. కేపిహెచ్బి కాలనీ సిక్స్త్ పేజ్ అబ్దుల్ కలాం పార్కు లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్, ఏషియన్ డెంటల్, సోరియాస్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపులో కంటి పరీక్షలు, దంత పరీక్షలు, జనరల్ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 250 మంది కాలనీవాసులు ఈ మెడికల్ క్యాంపు ని వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సాయిబాబు చౌదరి మాట్లాడుతూ అందరూ కూడా ఎప్పటికప్పుడు మెడికల్ చకప్ ద్వారా తమ ఆరోగ్య పరిరక్షణ చేసుకోవాలని అదేవిధంగా కరోనా తర్వాత ఎక్కువ శాతం ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ కూడా అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అంతేకాకుండా ఎక్కువ శాతం క్యాన్సర్ లక్షణాలు ఉంటున్నాయని దయచేసి అందరూ కూడా హెల్త్ క్యాంపు ద్వారా క్యాన్సర్ పరీక్షలు కూడా చేయించుకోవాలని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా సాయిబాబా చౌదరి నిర్వహిస్తున్న బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇనిస్ట్యూట్ వారి సౌజన్యంతో క్యాన్సర్ పరీక్షలు చేయించడం జరుగుతుంది. కాబట్టి పరీక్షలు అందరూ కూడా చేయించుకోవాలని ప్రతి ఒక్కరూ భయంతో కాకుండా బాధ్యతతో తమ ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు. కాలనీవాసులు మాట్లాడుతూ సాయిబాబా చౌదరి గత 20 సంవత్సరములుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని స్వర్గీయ నందమూరి తారక రామారావు స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన సాయిబాబా చౌదరి స్వర్గీయ దండమూడి శోభనాద్రి స్ఫూర్తితో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, కరోనా సమయంలో ప్రతి ఒక్కరికి అండగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో కాలనీవాసులు రామారావు, కాలనీ సెక్రటరీ ప్రసాద్, మాజీ అధ్యక్షులు కోటేశ్వరరావు, జయప్రకాష్, చిలుకూరి గోవిందరాజులు, రమణ రావు, కాజా నవీన్, లైన్ రేఖ, వీరన్న బాబు, రాము, శ్రీనివాసరావు, సత్య, త్రినాధ్, వాసిరెడ్డి ప్రదీప్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ సాయి కృప డిగ్రీ కళాశాల వీడ్కోలు సమావేశం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 4:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు వీడ్కోలు సమావేశం కళాశాల సెమినార్ హాల్ నందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ డిగ్రీ 2023-2026 బ్యాచ్ కు సంబంధించిన విద్యార్థుల వీడ్కోలు సమావేశం శనివారం రోజు ఘనంగా జరిగింది. దీనికి సహకరించిన విద్యార్థులు అధ్యాపకులకు ధన్యవాదములు తెలియజేస్తూ డిగ్రీ విద్య పూర్తయిన వెంటనే ప్రతి ఒక్కరూ విద్యను ఖచ్చితంగా కొనసాగించాలని బీఈడీ ఎంబీఏ ఎంసీఏ మరియు పీజీ కోర్సులను చేయాలని ప్రతి ఒక్కరూ పీజీ వరకు చదువుకుంటే భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. త్వరలోనే మన కళాశాలలో క్యాంపస్ రిక్రూట్మెంట్ నిర్వహించి ప్రతి విద్యార్థికి ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ఉంటానని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ వారి డిగ్రీని మూడు సంవత్సరాల కాల పరిమితిలో వారు పంచుకున్న అనుభవాలు కళాశాలకు వారికి ఉన్న బంధాన్ని నెమరు వేసుకున్నారు,విద్యార్థిని విద్యార్థులు బాధాతప్త హృదయాలతో మాట్లాడుతూ ఆహుతలను కంటతడి పెట్టేలా చేశారు. తదనంతరం విద్యార్థుల ఆటపాటలతో రోజంతా సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తో పాటు ప్రిన్సిపల్ యాకుబ్ బాబా, శ్రావణ్ రెడ్డి, మహేందర్, మోయిన్, వీరయ్య మరిపల్లి రాజు, సుమలత, శ్యామ్ కుమార్, రాము మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చౌటుప్పల్‌లో స్కూటీ దొంగ అరెస్ట్

## నాలుగు వాహనాల స్వాధీనం ..వివరాలు వెల్లడించిన సీఐ జి. మన్మధ కుమార్

**చౌటుప్పల్,ఏప్రిల్ 4,క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణంలో జరిగిన స్కూటీ దొంగతనం కేసులో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని అరెస్ట్ చేశారు. గుండ్రంపల్లి గ్రామానికి చెందిన గరిసే రామస్వామి టీఎస్05 ఎఫ్ వి 7147 నెంబర్ గల తన వాహనాన్ని ఈనెల 1వ తేదీన చౌటుప్పల్‌లోని ఎల్లప్ప హోటల్ సెల్లార్‌లో పార్క్ చేసి వెళ్లగా, తిరిగి వచ్చేసరికి అది కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.ఇన్స్పెక్టర్ మన్మధకుమార్ ఆదేశాల మేరకు ఎస్.ఐ కనకటి యాదగిరి, సిబ్బంది మల్లాం సందీప్, ఎం.భారద్వాజ్, ఉడుగు సైదులు కలిసి 4వ తేదీ శనివారం ఉదయం వలిగొండ ఎక్స్‌రోడ్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో ఒక వ్యక్తి స్కూటీపై వస్తూ పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా అనుమానం వచ్చి వెంటనే పోలీసులు అతనిని పట్టుకున్నారు. పోలీసులు అతనిని విచారింపగా విచారణలో అతను నార్కట్‌పల్లి ఎస్సీ కాలనీకి చెందిన పండుల విష్ణువర్ధన్ అలియాస్ చింటు (21)గా గుర్తించారు. అతను చౌటుప్పల్‌లో ఎల్లప్ప హోటల్ సెల్లార్ నుంచి స్కూటీ దొంగిలించానని ఒప్పుకున్నాడు. అదేవిధంగా గతంలో తాను మరికొన్ని మూడు బైక్‌లు దొంగిలించినట్లు పోలీసులకు తెలిపాడు.నిందితుడి వద్ద నుంచి వాహనాలను స్వాధీనం చేసుకుని , నిందితుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ అనంతరం శనివారం న్యాయస్థానానికి హాజరుపరచి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు .



# వ్యాక్సినేషన్లో వికారాబాద్ జిల్లా మొదటి స్థానంలో ఉండాలి

రాష్ట్ర పశువర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ బి. సుబ్బ రాయుడు

మాదిరెడ్డిపల్లిలో గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ..

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు కచ్చితంగా వేయించాలి.

రైతులకు తెలియజేసిన రాష్ట్ర పశువర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్

పశు వైద్యశాల ద్వారా సమర్థవంతమైన సేవలు అందించాలి..

పశువైద్య సిబ్బందికి సూచించిన రాష్ట్ర పశువర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** మూగజీవాలకు సకాలంలో నాణ్యతమైన వైద్యం అందించాలని రాష్ట్ర పశువర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ బి.సుబ్బ రాయుడు అన్నారు.వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలంలో మాదిరెడ్డిపల్లి గ్రామంలో మండల పశు వైద్యాధికారి విశ్వనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాని జిల్లా పశువైద్యాధికారి సదానందంతో కలిసి రాష్ట్ర పశువర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ బి.సుబ్బ రాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు జీవనాధారం ఉపాధి కల్పించడమే కాకుండా,ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి పాడి పరిశ్రమ దోహదం చేస్తుందన్నారు.అదేవిధంగా పాడి పశువుల ఆరోగ్యం పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది.పశువులకు వచ్చే ప్రమాదకర వ్యాధి అయిన గాలికుంట నివారణ కోసం ఉచిత టీకాల కార్యక్రమం ప్రారంభించి టీకాలు కూడా వేయడం జరుగుతుందని చెప్పారు.ప్రతి రైతు తన పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పశువైద్య ఆసుపత్రులలో సిబ్బంది అందుబాటులో ఉంటూ అవసరమైన వైద్య చికిత్సలు పశువులకు సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పశు వైద్యశాలలో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.వ్యాక్సిన్ వేయడమే కాకుండా వేసిన వ్యాక్సిన్ ని పశు దన్ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడంలో వికారాబాద్ జిల్లా మొదటి స్థానంలో నిలపాలని అధికారులకు సూచించారు.వికారాబాద్ జిల్లాలో నవాబుపేట్ మండలంలో వ్యాక్సిన్ అప్లోడింగ్ లో మొదటి స్థానంలో ఉన్నందుకు మండల వైద్యాధికారి ఆయన విశ్వనాథ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య సిబ్బంది,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపిన కాలనీవాసులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు





**కూకట్ పల్లి, ఏప్రిల్ 03 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ ఆరికేపూడి గాంధీ నీ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కలిశారు. పురేందర్ రెడ్డిని ఆయన శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రకాంత్, సంజీవరెడ్డి, ఆర్ కార్తీక్ రావు, మల్లయ్య, కాశీనాథ్, యాదవ్, ఈ రాజేందర్ పటేల్ కు అభినందనలు తెలిపారు. అనంతరం రామకృష్ణ వెల్ఫేర్ కమిటీ సభ్యులు పురందరెడ్డి మిత్రబృందము సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మిత్రులు, స్నేహితులు, కమిటీ సభ్యులు సమక్షంలో పురేందర్ రెడ్డి కి గండ పెండారం చేతికి కడియం బహూకరించారు. రామకృష్ణ కాలనీకి ఆయన చేస్తున్న సేవలను, కాలనీ సమస్యలను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఆ సమస్యల పరిష్కారానికి అన్ని విధాల సహకరిస్తున్నాడని మా మిత్రుడు జనంపల్లి పురేందర్ రెడ్డి కి మేము అందరమూ కలిసి గండపెండారం కంకణం బహుకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీధర్, సూర్యనారాయణ, మూర్తి, నాగేందర్ రెడ్డి, సీకే రెడ్డి, అరవింద్ కుమార్, గ్రానైట్ సూర్యనారాయణ, టైగర్ పురుషోత్తం, కిషోర్, సునీల్, లక్ష్మీనారాయణ, కె.వి. రావు, సతీష్, నాని, రిత్విక్, రోహిత్, జగదీష్ కుమార్, రవీందర్ నాయక్ అనసూయమ్మ వేద పండితులు కిరణ్ పంతులు, పత్రిక సోదరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నా మిత్రులకు ముఖ్యంగా నాకు గండ పెండారం బౌకరించడం ఎంతో సంతోషంగా గౌరవంగా ఉంది అని మా మిత్రులకు శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తూ, మరికొందరు ఫోన్లో ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# అతివేగంగా వెళ్లిన ద్విచక్ర వాహనదారుడు

## అదుపుతప్పి దర్గాను ఢీకొని అక్కడికక్కడే తీవ్ర గాయాలతో ఒక వ్యక్తి మృతి



**బాలానగర్, ఏప్రిల్ 04 (క్రైమ్ మిర్రర్) :** అతివేగం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. ద్విచక్ర వాహనం అదుపు తప్పి రహదారి పక్కనే ఉన్న దర్గాను బలంగా ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన విషాద ఘటన బాలానగర్ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గౌతమ్ నగర్ ప్రాంతానికి చెందిన అమితావ్ నాయక్ (35) శనివారం తెల్లవారుజామున తన ద్విచక్రవాహనం (TS08HC5245)పై ఇంటి నుండి కూకట్పల్లి వైపు బయలుదేరారు. బాలానగర్ మండల పరిధిలోని ర్యాడ్ క్లిఫ్ స్కూల్ సమీపానికి చేరుకోగానే, వాహనం ఒక్కసారిగా నియంత్రణ కోల్పోయింది. అతివేగంతో ఉన్న బైక్ పక్కనే ఉన్న దర్గాను బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో అమితావ్ నాయక్కు తల, శరీర భాగాలపై తీవ్ర గాయాలయ్యాయి. దెబ్బల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆయన ఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పోలీసులు పంచనామా నిర్వహించిన అనంతరం, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.మితిమీరిన వేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమిక విచారణలో పోలీసులు తేల్చారు. రహదారిపై వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వేగ నియంత్రణ పాటించాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఈ సందర్భంగా వాహనదారులకు సూచించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు తదుపరి దర్యాప్తు జరుపుతున్నారు.

# నిజాంపేట సర్కిల్లో జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ

## పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 04 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ శనివారం ఉదయం నిజాంపేట సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక పారిశుధ్య తనిఖీలు నిర్వహించారు. ప్రగతి నగర్లోని ఎన్టీఆర్ పార్క్, సింహపురి కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించిన ఆయన, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పారిశుధ్య పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర ప్రజల ఆరోగ్య దృష్ట్యా పారిశుధ్య నిర్వహణలో ఎట్టి పరిస్థితుల్లోనూ అలసత్వం వహించకూడదని అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ పార్క్ వంటి బహిరంగ ప్రదేశాల్లో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కాలనీల నుంచి సేకరించే చెత్త తరలింపు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, ఎక్కడా చెత్త కుప్పలు పేరుకుపోకుండా చూడాలని పేర్కొన్నారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ సాబెర్ అలీతో కలిసి ఫీల్డ్ ఆపరేషన్లను సమీక్షించారు. డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సింహపురి కాలనీ వంటి నివాస ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడమే లక్ష్యంగా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు. ఈ పర్యటనలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదు:చండూర్ ఎస్ఐ శివ కుమార్



చండూరు, క్రైమ్ మిర్రర్ : శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని చండూరు ఎస్సై శివకుమార్ తెలిపారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టేలా కామెంట్స్ పెడితే కేసులు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను వాహనదారులు తప్పనిసరిగా పాటించాలన్నారు లేకుంటే శిక్షార్హులు అవుతారన్నారు. చండూరులో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఇప్పటికే టౌన్ లో పెట్రోలింగ్ ముమ్మరం చేసామన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయి అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా గొడవలకు దిగితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

# పల్లెపహాడులో నర్సరీ స్కూల్ మోటార్ స్టాటర్లు దగ్ధం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 04:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామంలో శుక్రవారం రోజు రాత్రి సమయంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న నర్సరీకి సంబంధించిన స్టార్టర్లు మరియు స్కూల్ స్టార్టర్లు గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేయడం జరిగింది.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సాగర్ రింగ్ రోడ్ లో స్క్వేర్ కేఫ్ హుక్కా సెంటర్ పై రైడ్ చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నాము

## ఎల్బీనగర్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్




**ఎల్బీనగర్ ఏప్రిల్ 4, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాగర్ రింగ్ రోడ్ లో చట్ట విరుద్ధంగా నిర్వహిస్తున్న స్క్వేర్ కేఫ్ అనే హుక్కా సెంటర్ పై రైడ్ చేసి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నాము అని ఎల్బీనగర్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. అనంతరం నిందితుల వివరాలను వెల్లడించారు. మాదన్నపేట్ కు చెందిన దగ్గుల ప్రణయ్, సరూర్ నగర్ కు చెందిన మేకల మారేష్, నాగోల్ కు చెందిన రాసునూరి పవన్ అనే నిందితులపై కేసు నమోదు చేశామని ఇన్స్పెక్టర్ తెలిపారు. హుక్కాకు సంబంధించిన పైప్స్, పాట్స్, మూడు రకాల హుక్కా ఫ్లేవర్స్ ను సీజ్ చేసాము అని అన్నారు.

# అక్రమంగా రవాణా చేస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

## తిరుమలాయపాలెం మండల ఎస్సై కూచిపూడి జగదీష్



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తిరుమలాయపాలెం గ్రామ సమీపంలోనీ కొక్కిరేణి క్రాస్ రోడ్ వద్ద శనివారం ఉదయం 06:00 గంటలకు వాహనాల తనిఖీ చేస్తుండగా తార్పాలిన్ కప్పిన అశోక్ లేలాండ్ బడా దోస్త్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా 100 సంచుల బియ్యం మూటలు సుమారు 50 క్వింటాలు గల రేషన్ బియ్యం లోడ్ ను, వాహనంలో ఉన్న ముగ్గురిని పట్టుకొని విచారించగా నేరేళ్ల శ్రీకాంత్ ధరావత్ రమేష్ పగిళ్ల గణేష్ అని తెలిపినారు. పై ముగ్గురు మేడిదపల్లి గ్రామానికి చెందిన రామాచారి ద్వారా రేషన్ బియ్యం సేకరించి లోడ్ చేసుకొని ఖమ్మం కు చెందిన షేక్ నన్నేమియా ద్వారా పెద్ద వ్యాపారస్తులకు బియ్యాన్ని ఎక్కువ ధరకు అమ్ముటకు తీసుకెళ్తుండగా పట్టుకొని 50 క్వింటాల రేషన్ బియ్యాన్ని, అశోక్ లేలాండ్ వాహనాన్ని స్వాధీన పర్చుకొని పైన తెలిపిన 5 గురిపై కేసు నమోదు చేసి 4 గురిని అరెస్ట్ చేయడం జరిగింది. రామాచారి పరారి లో వున్నాడని మండల ఎస్ఐ కూచిపూడి జగదీష్ వివరాల ప్రకారం కేసు నమోదు చేస్తూ బొలేరో అశోక్ లైలాండ్ ట్రాలీను స్విజ్ చేశారు అనంతరం మండల పోలీస్ శాఖ సిబ్బంది అధికారులు కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదు

## టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కుక్కట్ పల్లి, ఏప్రిల్ 04 (క్రైమ్ మిర్రర్) :** అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడా రాజీ పడబోమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. శనివారం అయన స్థానిక నాయకులతో కలిసి నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల విషయమై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిశారు. ఇప్పటికే ప్రారంభమై కొనసాగుతున్న పనులతో పాటు జేఎన్టీయూ చౌరస్తా వద్ద స్కైవాక్, మూసాపేట వై జంక్షన్ వద్ద అండర్ పాస్ పనులు, సర్దార్ నగర్ లోని హిందూ స్మశాన వాటిక ప్రారంభోత్సవం, రాజు కాలనీలోని స్థలాన్ని కమ్యూనిటీ హాల్ కే కేటాయించాలని రమేష్ చౌహాన్ ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన ప్రారంభించాల్సిన, అనుమతి పొందిన పనులను వెంటనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.



# అణగారిన వర్గాల ధ్రువతార 'బాబూజీ'

## తెలంగాణ రాష్ట్ర మూడనమ్మకాల నిర్మూలన సంఘం యూత్ జాయింట్ సెక్రటరీ గుర్రాల నాగరాజు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 04:** భారతదేశ సామాజిక విప్లవ చరిత్రలో బాబు జగ్‌జీవన్ రామ్ ఒక అచంచలమైన శక్తి. 1908 ఏప్రిల్ 5న బీహార్‌లోని ఒక సాధారణ దళిత కుటుంబంలో జన్మించి, దేశ ఉప ప్రధాన మంత్రి స్థాయికి ఎదిగిన ఆయన ప్రస్థానం ఒక అద్భుతం. అంటరానితనం అనే సామాజిక క్యాన్సర్‌ను రూపుమాపడానికి ఆయన తన జీవితాంతం పోరాడారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, పార్లమెంటేరియన్‌గా, రక్షణ మరియు వ్యవసాయ శాఖ మంత్రిగా ఆయన ముద్ర చెరపలేనిది.

**"వివక్షపై హేతుబద్ధ పోరాటం"**

జగ్‌జీవన్ రామ్ కేవలం భావోద్వేగాలతో కాకుండా, హేతుబద్ధమైన ఆలోచనలతో వివక్షను ఎదిరించారు. వారణాసిలో చదువుకునే రోజుల్లో ఆయనకు ప్రత్యేకమైన మంచినీటి కుండను ఏర్పాటు చేసినప్పుడు, దానిని పగులగొట్టి "మనుషుల మధ్య వివక్ష చూపే ఏ ఆచారం అయినా అది అశాస్త్రీయమైనది" అని చాటిచెప్పారు. ఇది నేటి 'మూఢనమ్మకాల నిర్మూలన సంఘం' కార్యకర్తలకు ఒక గొప్ప పాఠం. అశాస్త్రీయ ఆచారాలను మౌనంగా భరించడం కంటే, వాటిని తార్కికంగా ఎదిరించడమే నిజమైన సామాజిక బాధ్యత అని ఆయన నిరూపించారు.

"హరిజన సేవా సంఘం నుండి పార్లమెంట్ వరకు"





1935లో 'ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్' స్థాపించి, దళితుల హక్కుల కోసం సంస్థాగత పోరాటం ప్రారంభించారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లారు. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ క్యాబినెట్‌లో అతిపిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. వ్యవసాయ మంత్రిగా ఆయన హయాంలోనే భారతదేశం 'హరిత విప్లవం' సాధించి, ఆహార ధాన్యాల దిగుమతి స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి ఎదిగింది. 1971 ఇండో-పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా ఆయన చూపిన చొరవతోనే బంగ్లాదేశ్ ఆవిర్భవించింది.

**"మూఢనమ్మకాలపై యుద్ధం - శాస్త్రీయ దృక్పథం"**

నేడు సమాజంలో వేళ్లూనుకుపోయిన కుల వివక్ష, అంటరానితనం వెనుక అనేక మూఢనమ్మకాలు దాగిఉన్నాయి. "ఒక మనిషిని తాకితే మైల పడతారు" అనే అశాస్త్రీయ భావనను బాబూజీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఆయన దృష్టిలో సామాజిక సమానత్వం అంటే కేవలం చట్టాలు చేయడం కాదు, మనుషుల ఆలోచనా విధానంలో మార్పు రావడం. సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో కూడా, ఇంకా మూఢాచారాల పేరుతో దళితులపై దాడులు జరగడం విచారకరం.

**"మన బాధ్యత"**

'మూఢనమ్మకాల నిర్మూలన సంఘం' రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా పిలుపునిచ్చేది ఏంటంటే.. బాబూజీ ఆశయాలను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి. కుల రహిత, మతాతీత సమాజం కోసం ఆయన చేసిన కృషిని కొనసాగించాలి. మూఢనమ్మకాలనే అంధకారం నుండి సమాజాన్ని విజ్ఞానం వైపు నడిపించడమే జగ్‌జీవన్ రామ్ కి మనం ఇచ్చే నిజమైన నివాళి అంటున్న తెలంగాణ రాష్ట్ర మూడనమ్మకాల నిర్మూలన సంఘం యూత్ జాయింట్ సెక్రటరీ గుర్రాల నాగరాజు.



# నిరుపేదలకు రూ. 3 లక్షల 94 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కల పంపిణీ

### టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 04 (క్రైమ్ మిర్రర్) :** నగరంలో కార్పొరేట్ వైద్యం చేయించుకోని ఆర్థిక స్తోమత లేని నిరుపేదలైన పలువురు అనారోగ్యంతో బాధపడుతున్న వారు ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్, ఫతేనగర్ కు చెందిన మహమ్మద్ సబ్బుజ్ ఖాన్ కు, రూ. 41వేలు, బాలానగర్ డివిజన్ కు చెందిన పూర వీరేశం గౌడ్ కు, రూ. 60 వేలు, మూసాపెట్ డివిజన్ కు చెందిన పందులోలు స్వాతికి రూ. 60వేలు, కూకట్ పల్లి కి చెందిన లులకపు వినయ్, లూలకపు రూ. 60వేలు, బాలానగర్ డివిజన్ కు చెందిన తన్నీరు అంజయ్యకు రూ. 60వేలు మూసాపేట్ డివిజన్ కు చెందిన మహమ్మద్ సిరాజ్ రూ. 60వేలు బాలానగర్ డివిజన్ కు చెందిన కాసుల ప్రమీలకు రూ. 53వేల చెక్కులు మంజూరు అయ్యాయి. కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయానిదికి దరఖాస్తులు చేసుకున్నారు. రూ. 3 లక్షల 94 వేల ముఖ్యమంత్రి సహానిది మంజూరు అయ్యాయి. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బండి రమేష్ చేతుల మీదుగా శనివారం పార్టీ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, గాలి బాలాజీ, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజు, సీనియర్ నాయకులు పులి శివకుమార్ గౌడ్, గోపాల్ చౌదరి, రంగమోహన్, అక్బర్, ప్రసన్నకుమార్, మధు, మహేందర్, కలికోట బాలరాజు, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# రాంబాబు ని పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణానికి బావని హోటల్ యజమాని కొల్లా రాంబాబు మాతృమూర్తి కొల్లా నాగరత్నమ్మ శుక్రవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాలలు వేసి నివాళులర్పించి ఆమె కుమారుడు రాంబాబు, కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. హోటల్ కి వచ్చే కస్టమర్లను కుటుంబ సభ్యులుగా బావించి పలకరించేదని ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేసుకున్నారు. ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోకల దేవదాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, పందిరి రమేష్, కౌన్సిలర్లు ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, కోనేటి ఎల్లయ్య, నాయకులు గుండెబోయిన సైదులు, ఎస్కె ఇబ్రహీం, బొబ్బలి రాంరెడ్డి, దేశపాక రాజేష్, జిట్టా చినస్వామీ, అమరోజు మదన్, శ్రీకాంత్ చారి, నర్సింహా తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** సిఐడి కార్యాలయం ముట్టడికి బిఆర్ఎస్ పార్టీ పిలుపునివ్వడంతో చిట్యాల మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, 10వార్డు కౌన్సిలర్ నిమ్మనగోటి శ్రీనివాస్, నాయకులు దగ్గుల సైదులు, ఆగు అశోక్ యాదవ్, బొలుగూరి సైదులు, ఆవుల ఆనంద్, మాసంపల్లి వెంకన్న, నవీన్ రెడ్డి లను చిట్యాల పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్రమంగా అరెస్ట్ చేయడంపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని అక్రమ అరెస్టులకు భయపడేది లేదని తెలిపారు.



# ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు లక్ష్మీనారాయణను సన్మానించిన అవోపా రాష్ట్ర అధ్యక్షుడు శంకర్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 04 (క్రైమ్ మిర్రర్) :** ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా గెలుపొందిన అమరవాది లక్ష్మీనారాయణను శనివారం ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) రాష్ట్ర అధ్యక్షుడు మల్లిపెద్ది శంకర్, ఇతర కమిటీ సభ్యులు, నేతలతో కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తన గెలుపు కోసం పని చేసిన అవోపా రాష్ట్ర అధ్యక్షుడు, ఇతర సభ్యులు, ఇకముందు తాను చేయబోయే ఆర్యవైశ్యుల అభివృద్ధి లోను సహకరించాలన్నారు. అనంతరం అవోపా శంకర్ మాట్లాడుతూ తెలంగాణ లో అవోపా ఆర్యవైశ్య మహాసభ అనుభంద సంస్థలా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోల శ్రీధర్, జోనల్ చైర్మన్ అగీర్ అశోక్ కుమార్, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుదు మనోహర్రావు, ప్రధాన కార్యదర్శి దుబ్బ అనిల్ కుమార్, ఫైనాన్స్ సెక్రటరీ శివకుమార్, ఆర్గనైజేషన్ సెక్రెటరీ నాగేంద్రయ్య, రంగారెడ్డి జిల్లా అర్బన్ టు అధ్యక్షులు బొడ్డు శ్రీధర్, ఫైనాన్స్ సెక్రటరీ ఇడుకుల లింగయ్య, ఆర్కే పురం అధ్యక్షుడు గట్టు హరీష్, ఉపాధ్యక్షుడు దుర్గాప్రసాద్, శంకర్, పుప్పాలగూడ యూనిట్ అధ్యక్షుదు దారం వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి



## రైస్ మిల్లులను సందర్శించిన చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 4:** మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని పలు రైస్ మిల్లులను ఎఎంసీ మాజీ చైర్మన్, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి ధాన్యం సీజన్ ప్రారంభంలో వ్యాపారులు క్వింటాలుకు రూ. 2,750 వరకు ధర ఇచ్చారని, అయితే గత మూడు రోజులుగా కొందరు వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి క్వింటాలుకు రూ. 2,400 మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ నుంచి పెద్ద మొత్తంలో ధాన్యం మిర్యాలగూడ మిల్లులకు వస్తోందని, దీన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. కెఎన్ఎం, మహేంద్ర చింటూ వంటి రకాల ధాన్యాలను కొందరు మిల్లర్లు మాత్రమే కొనుగోలు చేస్తూ క్వింటాలుకు రూ. 2,100 మాత్రమే ధర చెల్లిస్తున్నారని, ఇది రైతులపై దోపిడీకి దారితీస్తోందని విమర్శించారు. గత ఏడాది యాసంగి సీజన్‌కు సంబంధించిన బోనస్ ఇప్పటివరకు రైతులకు చెల్లించలేదని, ప్రభుత్వం వెంటనే ఆ బోనస్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఐకేపీ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేపట్టి రైతులకు బోనస్ ఇవ్వాలని కోరారు. వారం రోజులుగా రైతులు సమస్యలతో ఆందోళన చెందుతున్నప్పటికీ ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులు మిల్లుల వద్దకు కనీసం వెళ్లి పరిస్థితిని పరిశీలించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెరిగిన పెట్టుబడులను దృష్టిలో ఉంచుకుని కనీసం క్వింటాలుకు రూ. 3,000 గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మట్టపల్లి సైదయ్య, సర్పంచులు పీసీకే ప్రసాద్, సాగర్ నాయక్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, రైతులు మధుసూదన్, నాగేశ్వరరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ముంపు బాధితుల ఫిర్యాదుపై స్పందించిన అధికారులు

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4 (క్రైమ్ మిర్రర్):** నిజాంపేట్ సర్కిల్ ప్రగతి నగర్ పరిధిలోని ఎన్నారై కాలనీ, చందు లేఅవుట్, సాయికృష్ణ కాలనీ ప్రాంతాల్లో నెలకొన్న వరద ముంపు సమస్యను స్థానిక ప్రజల సహకారంతో పరిష్కరిస్తామని హైడ్రా అధికారులు స్పష్టం చేశారు. శనివారం హైడ్రా, ఆర్ అండ్ బి నిజాంపేట్ సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు సంయుక్తంగా ముంపు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. మియాపూర్ - గండిమైసమ్మ 100 ఫీట్ల రోడ్డు నుండి వచ్చే వరద నీరు ఈ ప్రాంతంలోని కాలనీ డ్రైనేజీ లో కలవడం వల్ల కాలనీలు జలమయమవుతున్నాయని స్థానిక కాలనీ వాసులు తుమ్మేటి శరత్ రెడ్డి, వడ్లకొండ సందీప్, బోట్ల తిరుపతి గతంలో హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన అధికారులు శనివారం నాలాల పరిస్థితిని, నీటి ప్రవాహ గతిని నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా అధికారి ప్రవీణ్ మాట్లాడుతూ.. "ముంపు సమస్య తీవ్రతను గుర్తించాం. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వరద నీటిని మళ్లించే అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. స్థానిక ప్రజల సహకారంతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం," అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు తుమ్మేటి శరత్ రెడ్డి, ధార్కోల్ శ్రీనివాసరావు, విజయ్ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులు శ్రవణ్, వెంకట్, సిబ్బంది మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా మున్సిపల్ పాలకవర్గం ఎన్నిక: జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య



**రామకృష్ణాపూర్ ఏప్రిల్ 4 (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపాలిటీ నూతన పాలకవర్గ ఎన్నిక ప్రక్రియ శనివారం ప్రశాంతంగా ముగిసింది. పరోక్షంగా నిర్వహించిన ఎన్నికల్లో మున్సిపల్ చైర్‌పర్సన్‌గా గొడిసెల సంధ్యారాణి, వైస్ చైర్‌పర్సన్‌గా మిట్టపెల్లి సరిత ఎన్నికయ్యారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ ఎన్నికలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్, ఎన్నికల పరిశీలకులు మనోజ్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ హాజరై పర్యవేక్షించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పూర్తి పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల సరళిని ప్రత్యక్ష ప్రసారం ద్వారా నిర్వహించి, నిష్పక్షపాత వాతావరణాన్ని కల్పించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా కౌన్సిలర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతుల్లో, నిబంధనలకు అనుగుణంగా ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌లకు అధికారులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఏప్రిల్ 25న తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయం

### కవితక్క నేతృత్వంలో నూతన పార్టీ ప్రకటన



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి, ఏప్రిల్ 04:** తెలంగాణ రాజకీయాల్లో కొత్త శకంఏప్రిల్ 25న తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయం -- కవితక్క నేతృత్వంలో నూతన పార్టీ ప్రకటన తెలంగాణ రాజకీయాల్లో కొత్త శకం ప్రారంభానికి నాంది పలుకుతూ ఈ నెల 25న నూతన రాజకీయ పార్టీ ప్రకటించనున్నట్లు నాయకులు వెల్లడించారు. ఈ సందర్భంగా శంకర్ పల్లి మండల కేంద్రంలో జరిగిన సమీక్షా సమావేశంలో పార్టీ ఆవిర్భావ పోస్టర్‌ను ఘనంగా విడుదల చేశారు. కొలాన్ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామిడి వెంకట్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కె. శివశంకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ అస్తిత్వాన్ని ప్రతిబింబించేలా, సామాజిక న్యాయం ప్రధాన లక్ష్యంగా ఈ కొత్త పార్టీ ఏర్పడుతోందని తెలిపారు. ప్రజా గొంతుకగా నిలుస్తున్న కవితక్క నాయకత్వంలో ఈ పార్టీ రాష్ట్ర రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించనుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య కుమ్మక్కు జరుగుతోందని ఆరోపిస్తూ, ప్రజల కోసం ఒంటరిగా పోరాడుతున్న నాయకత్వం కవితక్కదేనని అన్నారు. మహిళల పాత్రపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ, "మహిళలు ముందుకు వస్తే రాష్ట్రంలో పెద్ద మార్పు సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు.ఇది కేవలం రాజకీయ పార్టీ కాకుండా ఒక సామాజిక ఉద్యమమని, ముఖ్యంగా మహిళల ఆధ్వర్యంలో కొత్త రాజకీయ దిశను తీసుకురానుందని తెలిపారు. ఈ నెల 25న మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్ లో జరిగే పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని, యువత మరియు మహిళలు భారీగా తరలివచ్చి మద్దతు ఇవ్వాలని నాయకులు పిలుపునిచ్చారు. పాల్గొన్న వారు: ఈ కార్యక్రమంలో జి. ప్రశాంత్ గౌడ్, సయ్యద్ ఇల్యాస్, నరేష్ గౌడ్, అనుదీప్ రెడ్డి, శ్రీకాంత్, కిషోర్, భాస్కర్ రెడ్డి, మణిదీప్, మనీ, చింటూ, ఎత్తరి గణేష్, గౌతమ్ రెడ్డి, వంశీ, గిరి, శెట్టి రాజు, రాయగంటి జగన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి నాంది పలుకుతూ ఈ నెల 25న నూతన రాజకీయ పార్టీ ప్రకటించనున్నట్లు నాయకులు వెల్లడించారు. ఈ సందర్భంగా శంకర్ పల్లి మండల కేంద్రంలో జరిగిన సమీక్షా సమావేశంలో పార్టీ ఆవిర్భావ పోస్టర్‌ను ఘనంగా విడుదల చేశారు.కొలాన్ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామిడి వెంకట్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కె. శివశంకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ అస్తిత్వాన్ని ప్రతిబింబించేలా, సామాజిక న్యాయం ప్రధాన లక్ష్యంగా ఈ కొత్త పార్టీ ఏర్పడుతోందని తెలిపారు. ప్రజా గొంతుకగా నిలుస్తున్న కవితక్క నాయకత్వంలో ఈ పార్టీ రాష్ట్ర రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించనుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య కుమ్మక్కు జరుగుతోందని ఆరోపిస్తూ, ప్రజల కోసం ఒంటరిగా పోరాడుతున్న నాయకత్వం కవితక్కదేనని అన్నారు. మహిళల పాత్రపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ, "మహిళలు ముందుకు వస్తే రాష్ట్రంలో పెద్ద మార్పు సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు.ఇది కేవలం రాజకీయ పార్టీ కాకుండా ఒక సామాజిక ఉద్యమమని, ముఖ్యంగా మహిళల ఆధ్వర్యంలో కొత్త రాజకీయ దిశను తీసుకురానుందని తెలిపారు.ఈ నెల 25న మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్ లో జరిగే పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని, యువత మరియు మహిళలు భారీగా తరలివచ్చి మద్దతు ఇవ్వాలని నాయకులు పిలుపునిచ్చారు.

**పాల్గొన్న వారు:** ఈ కార్యక్రమంలో జి. ప్రశాంత్ గౌడ్, సయ్యద్ ఇల్యాస్, నరేష్ గౌడ్, అనుదీప్ రెడ్డి, శ్రీకాంత్, కిషోర్, భాస్కర్ రెడ్డి, మణిదీప్, మనీ, చింటూ, ఎత్తరి గణేష్, గౌతమ్ రెడ్డి, వంశీ, గిరి, శెట్టి రాజు, రాయగంటి జగన్ తదితరులు పాల్గొన్నారు.

### చండూరు ది బ్లాక్ లెవెల్ ఆర్టిజెన్స్ ఇండస్ట్రియల్ కోఆపరేటివ్ సొసైటీలో

# దొంగలు పడ్డారు రూ.12 లక్షలు కాజేశారు

చండూరు, క్రైమ్ మిర్రర్: చండూరులోని ప్రధాన వీధిలో ది బ్లాక్ లెవెల్ ఆర్టిజన్స్ ఇండస్ట్రియల్ కో-ఆపరేటివ్ సొసైటీ (తట్టబుట్టల సంఘం )ఉంది. ఇందులో 300 మంది సభ్యులుగా ఉన్నారు. రెండు ఏళ్ల క్రితం నూతన కార్యవర్గం కొలువుదీరింది. అయితే ప్రత్యక్ష ఎన్నికలు జరగాల్సి ఉండగా సభ్యులు తక్కువ మొత్తంలో హాజరు కావడంతో ఏలే సత్తయ్యతో పాటు మరి కొంతమందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.... ఇంతవరకు బాగానే ఉంది. అయితే గత 20 ఏళ్లుగా సభ్యులకు సంబంధించిన వాటాదనం మొత్తం కూడా రూ. 12 లక్షల వరకు కూడా సంఘంలో జమ అయ్యాయి.... సభ్యులకు,కార్యవర్గానికి తెలవకుండా సదరు చైర్మన్ తన కొడుకు శేఖర్ ను




మేనేజర్ గా చూపిస్తూ దొంగ చాటుగా తీర్మానం చేసి ఎస్బిఐ అకౌంట్ లో వీరిద్దరు సంతకాలు చేసి డబ్బులు డ్రా చేశారు. ఇందుకు సంబంధించి పూర్తి ఆధారాలు సదర్ కార్యవర్గ సభ్యుల వద్ద ఉన్నాయి. విషయం బయటకు పొక్కడంతో... కార్యవర్గ సభ్యులు పోలీసులను కూడా ఆశ్రయించారు... అయితే సదరు తండ్రీ కొడుకులు డబ్బులు తిరిగి ఇస్తామంటూ నమ్మబల్కుతూ రెండేళ్లుగా సదరు కార్యవర్గ సభ్యులను ముప్పు తిప్పలు పెడుతున్నారు. ఇటీవల కాలంలో సభ్యులు వెళ్లి అడగగా ఇక ఇస్తాం అగ ఇస్తామంటూ బొంకుతున్నారు.... డబ్బులు కాజేసిన దానికి సంబంధించి తాము న్యాయపోరాటం చేస్తామంటూ కార్యవర్గ సభ్యులు చెబుతున్నారు. పోలీసు ఉన్నతాధికారులను... కలెక్టర్ ను కలిసే యోచనలో ఉన్నారు. ఇందుకు సంబంధించి మరింత సమాచారంతో క్రైమ్ మిర్రర్ లో కథనాలు వెలువడనున్నాయి....



## పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న రవీందర్ దంపతులు

**కట్టంగూర్ క్రైమ్ మిర్రర్ :** కట్టంగూర్ పట్టణ కేంద్రానికి చెందిన కట్టంగూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుకు యాదగిరి మనుమరాలు అయిన ధార్విమొదటి జన్మదిన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన దైద రవీందర్ దంపతులు పాటు కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ యాదవ్, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాద లింగస్వామి,కట్టంగూర్ గ్రామ సర్పంచ్ ముక్కాముల శ్యామల- శేఖర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఛత్రపతి, బొల్లేపల్లి గ్రామ సర్పంచ్ వల్లపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యర్కల లక్ష్మీనారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు ఇవ్వడం లేదని దాడి

గండిపేట(క్రైం మిర్రర్): తీసుకున్న డబ్బులు ఇవ్వకపోవడంతో కక్ష పెంచుకోని దాడి చేసిన సంఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం ఎంఎం పహాడీ సులేమాన్‌నగర్ ప్రాంతానికి చెందిన సద్దాం(30) నాలుగున్నర లక్షల రూపాయలను జహీర్ వద్ద తీసుకున్నాడు. అవసరాల నిమిత్తం డబ్బులుత ఈసుకున్న సద్దాం జహీర్ వద్ద పని చేయకపోవడంతో పాటు తీసుకున్న డబ్బులు ఇవ్వడం లేదు. ఈ నేపథ్యంలోనే ఇరువురి మధ్య 15 రోజుల క్రితం స్థానిక అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఒకరిపై ఒకరు ఫిర్యాదులు కూడా చేసుకున్నారు. టైల్స్ వేసే పనిలో సద్దాం చురుగ్గా స్మార్ట్‌గా పనులు చేస్తుంటాడు. పనికి రాకపోవడంతో పాటు డబ్బులు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్న సద్దాంపై ఎలాగైనా దాడి చేయాలనే నిర్ణయానికి వచ్చారు. శనివారం ఉదయం బిలాల్ హోటల్‌లో సద్దాం ఉన్నాడన్న విషయం తెలుసుకున్న జహీర్ అతని అనుచరులు హైమద్, ఖలీద్, ఇక్బాల్ మరో ఐదు మందితో కలిసి సద్దాంపై విచక్షణారహితంగా కర్రలు రాడ్లతో దాడి చేసి పరారయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు చికిత్స నిమిత్తం సద్దాంను ఉస్మానియా ఆసపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అనుమతి లేకుండా అక్రమంగా నడుస్తున్న రెసొనెన్స్ జూనియర్ కాలేజీ

### ఇద్దరికి ఫుడ్ పాయిజనింగ్... నిరాహార దీక్ష చేపట్టిన విద్యార్థులు

### కాలేజీపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి

### ఎన్ఎస్ యు ఐ విద్యార్థి నాయకులు



మాదాపూర్ క్రైమ్ మిర్రర్ : మాదాపూర్‌లో ఉన్న రెసొనెన్స్ జూనియర్ కాలేజీలో శుక్రవారం రాత్రి జరిగిన ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. కాలేజీలో వసతి పొందుతున్న విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై విద్యార్థులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ దీక్ష చేపట్టారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ఈ కాలేజీ అనుమతులు లేకుండా నడుస్తున్నట్లు సమాచారం. కాలేజీ నిర్వహణలో సరైన అనుమతులు లేకపోవడం మాత్రమే కాకుండా, ఆహార సదుపాయాలు కూడా అత్యంత నాసిరకంగా ఉన్నాయని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, విద్యార్థులకు హాల్ టికెట్లు ఇతర ప్రాంతాల నుంచి జారీ చేయడం, పరీక్షలు వేరే కాలేజీ ప్రాంగణంలో రాయించడం వంటి అనేక అనైతిక చర్యలు జరుగుతున్నాయని వెల్లడైంది. ఈ అంశాలపై విద్యార్థులు నిరసనలు తెలియజేస్తున్నారు.ఈ నేపథ్యంలో శనివారం ఎన్ఎస్ యు ఐ విద్యార్థి నాయకులు కాలేజీకి వెళ్లి విద్యార్థుల సమస్యలను పరిశీలించారు. ఫుడ్ పాయిజనింగ్ గురైన విద్యార్థుల పరిస్థితిని తెలుసుకుని, వారికి అవసరమైన సహాయం అందించాలని అధికారులను కోరారు. అధికారులు వెంటనే స్పందించి, ఈ కాలేజీపై సమగ్ర విచారణ జరిపి, అనుమతులు లేకుండా నడుస్తున్నట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాము. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు హాని కలిగించే విధంగా వ్యవహరించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.



## రేణుక మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన :దైద రవీందర్

**కేతపల్లి క్రైమ్ మిర్రర్:** కేతపల్లి మండలం బండపాలెం గ్రామానికి చెందిన మారం సత్తి రెడ్డి సతీమణి మారం రేణుక గుండెపోటుతో మృతి చెందడంతో మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోళ్ళ వెంకటరెడ్డి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేరెడ్డి ప్రవీణ్ రెడ్డి, ముద్దం విజయ్, బొట్టు వెంకన్న, రంగారెడ్డి కిరణ్ జ్యోతి ,బస్ ఏసోబు, శ్రీనివాస్ రెడ్డి ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం ను విజయవంతం చేయండి

### మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం ను విజయవంతం చేయాలని మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ పిలుపునిచ్చారు. ఈ మేరకు మహబూబ్ నగర్ కలెక్టరేట్ లో శనివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 9 నుండి 24 వరకు స్వాగతం సుస్వాగతం సన్నాహక సమావేశంలో భాగంగా ఎంపీ డీకే అరుణ ఆధ్వర్యంలో కలెక్టర్ తో పాటు ప్రభుత్వ పిఈడీలు, పీఈటీలు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు. ప్రధానమంత్రి సంసద్ కేల్ మహోత్సవ్ కోఆర్డినేటర్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. మహబూబ్ నగర్ పార్లమెంట్స్ లో ఏప్రిల్ 9 నుండి ఏప్రిల్ 15 వరకు గ్రామస్థాయి ఆటలు మండల కేంద్రంలో ఉంటాయని, ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 20 అసెంబ్లీ మండలాల గేమ్స్ నియోజకవర్గంలో ఉంటాయని అన్నారు. ఏప్రిల్ 21 నుండి ఏప్రిల్ 22 నియోజకవర్గం వారి గేమ్స్ పార్లమెంట్ కేంద్రంలో ఉంటాయని వివరించారు. ఏప్రిల్ 24 చివరి రోజు పార్లమెంట్ స్థాయి విజేతలందరికీ బహుమతి ప్రధానము కార్యక్రమం ఉంటుందని ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అన్నారు.

## ప్రజానాట్యండలి జిల్లా 8వ మహాసభలను జయప్రదం చేయండి

### ప్రజానాట్యమండలి,జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట స్వామి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా ఎనిమిదవ మహాసభలను జయప్రదం చేయండి ఈరోజు చిట్యాల మండలం వనిపాకల .గ్రామంలో ప్రజానాట్యమండలి జిల్లా 8వ మహాసభలు ఏప్రిల్ 6 7 తేదీల్లో నల్లగొండ పట్టణ కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యజిల్లా కమిటీ సభ్యుడు జిట్ట స్వామి పాల్గొని ఆయన మాట్లాడుతూ దశాబ్దాల ప్రజా చైతన్య ప్రవాహం ప్రజానాట్యమండలి కలకల కోసం కాదు కల ప్రగతి కోసం అనే నినాదంతో వీధి నాటకం పోరాట ఆయుధం గ మలచుకొని ప్రజల చైతన్యం కోసం నిరంతరం పాటయి ఆటై ముందుకు సాగుతుంది ప్రజానాట్యమండలని ఈ సందర్భంగా వారున్నారు నీటికి చలం ఉంటేనే ఏటికి వరదొస్తుంది నిప్పున జ్వలనం ఉంటేనే గుప్పున మంటొ వస్తుంది అంటారు సినారె నీటికి చైతన్యం చలనం నిప్పుకు చైతన్యం జననం ప్రకృతికైనా సామాజిక సమాజానికైనా ఈ చైతన్యమే పురోగమనం సాధనం అని వారన్నారు ఆ చైతన్యానికి ప్రతిరూపంగా 82 వసంతాలలో ప్రజా జీవితంలో విడదీయరాని భాగమై వ్యక్తీకరించి ఓ సువిశాల మధ్యమం ప్రజానాట్యమండలని వారన్నారు ప్రజా శ్రామిక సోదరుల నుండి పుట్టిన జానపద గ్రామీణ కలలు ప్రపంచీకరణ పడక నీడలో వస్తున్న వింత పోకడల్లో నిర్వీర్యం అవుతున్నాయని మానవత్వ మానవ సంబంధాలు కుటుంబ జీవన వ్యవస్థలు తిరోగమనములు పయనిస్తున్నాయని ఆటపాటలతోనే జీవన వృత్తిగా మంచుకున్న ఈ నేపథ్యంలో వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న పోరాటాల గడ్డ నల్లగొండ జిల్లా 8వ మహాసభలు సంస్కృతిక ఉత్సవాలు ఏప్రిల్ 6 7 తేదీల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్టు అభ్యుదయ వాదులు మేధావులు ప్రజలు సహకరించి కళాకారులు పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి చిట్యాల మండలం అధ్యక్షులు మేడి లింగస్వామి. మేడి సునీత.మేడి రాణి. వేడి గోపమ్మ.భద్రము. ఐలమ్మ.తదితరులు పాల్గొనడం జరిగింది



క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 ఆదివారం 5-4-2026

# టీఎన్జీవోలో మురుగుతో బేజారు..

### రోడ్డుపై పారుతున్న డ్రైనేజీ మురుగుతో ఇక్కట్లు.

### అధికారుల అలసత్వం పై స్థానికుల ఆగ్రహం

### హోటల్ నిర్వాహకుల వల్లే ఈ దుస్థితి






**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** అధికారుల నిర్లక్ష్యం కమర్షియల్ భవన సముదాయాల అహంకారం సాధారణ ప్రజలకు లేని సమస్యను తెచ్చిపెడుతుంది. కనీస డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు అవస్థలు పడుతుంటే ఓ హోటల్ నిర్వాహకులు అదే డ్రైనేజీ లైన్ కు వ్యర్థాలను వదిలేస్తూ సమస్య తీవ్రతకు కారణం అవుతున్నారు. ఈ విషయంలో అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్య పరిష్కారంలో ఘోరంగా విఫలమవుతున్నారు. కాగా కంటిచూపు చర్యగా వారంలో రెండు నుంచి మూడుసార్లు డ్రైనేజీ వ్యర్థాలను తొలగించి చేతులు దులుపుకుంటున్నారు. అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని టీఎన్జీవో కాలనీలో గత కొంతకాలంగా డ్రైనేజీ సమస్య స్థానికులను పట్టిపీడిస్తోంది. ప్లాట్ నెంబర్ 165 166 159 160 ప్రాంతం పరిసర ప్రాంతాల్లో ఈ సమస్య విపరీతంగా ఉంది. ముఖ్యంగా ఇక్కడి వాసవి టెంపుల్ తో పాటు అయ్యప్ప స్వామి దేవాలయానికి వెళ్లే భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కాగా ఈ వాణిజ్య సముదాయాలు డ్రైనేజీ కనెక్షన్లు ఇదే లైన్ కు ఉండడంతో సమస్య ఉధృతం అవుతుంది డ్రైనేజీ మురుగునీరు పొంగినప్పుడల్లా సంబంధిత శాఖ అధికారులు శుభ్రం చేస్తున్నారు. అయినప్పటికీ వారానికి రెండు మూడు సార్లు సమస్య అదే విధంగా ఉండడంతో స్థానికులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. ఈ సమస్య మూలంగా దోమలు చికాకు పెడుతోందని ఈ దోమల మూలంగా పలు రకాల వ్యాధులకు గురవుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. కాగా ఈ సమస్యపై వాణిజ్య సముదాయాల యజమాని ప్రశ్నించగా వారు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఇదే ప్రాంతంలో ఒక హోటల్ కూడా ఉండడం మూలంగా సమస్య తీవ్రతరం అవుతుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

**హోటల్ యాజమాన్యం ఉదాసీనత..**

ఈ సమస్యపై హోటల్ యాజమాన్యానికి పలుమార్లు విన్నవించిన వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తుండడంతో తమకు ఏమి చేయాలో పాలు పోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. అదేవిధంగా ఇటువైపుగా రాకపోకలు సాగించేవారు వాహనదారులు సైతం తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నామని అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ డ్రైనేజీ ఉప్పొంగినపుడు వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో ఆ మురుగు నీరు అంతా పరిసర ప్రాంతాల్లో వ్యాపిస్తుందని పలువురు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**నిమ్మకు నీరెత్తినట్టుగా అధికారుల తీరు..**

గత కొంతకాలంగా ఈ సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులకు ఎన్ని మార్లు విన్నవించుకున్నా వారిలో చలనం లేదని, నిమ్మకు నెరెత్తినట్టుగా వివరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్య ఈ స్థాయిలో ఉండడానికి కారణమైన హోటల్ యాజమాన్యం పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల అలసత్వానికి నిదర్శనమని వారు ఆరోపిస్తున్నారు. అప్పుడప్పుడు శుభ్రం చేయగా మిగిలిన డ్రైనేజీ వ్యర్థాలు అలాగే రోడ్డుపై వదిలేస్తుండడంతో దోమల బెడదతో పాటు దుర్గంధం తదితర సమస్యల మూలంగా అంటు వ్యాధులు వ్యాపిస్తున్నాయన్నారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు శాశ్వత పరిష్కారానికి మార్గం చూపాలని వేడుకుంటున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు శ్రీ కేసీఆర్ గారి క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల ఫాసిస్టు దాడిని తీవ్రంగా ఖండించిన మీాజ తాతా మధుసూదన్...




**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** తెలంగాణా సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి క్యాంపు ఆఫీసుకు రక్షణ ఇవ్వలేని స్థితిలో ఉన్న పోలీసు వ్యవస్థను చూసి సిగ్గుపడుతున్నాను. దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై, దాడి చేస్తున్నప్పుడు చోద్యం చూసిన పోలీసుల పై కేసులు నమోదు చేసి శిక్షించాలి. ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకోలేని కాంగ్రెస్ నాయకులు గోడల మీద బలవంతంగా ఫోటోలు పెట్టడం ద్వారా గుర్తింపు రాదు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం మీ అరాచక సంస్కృతికి అద్దం పడుతుంది. ప్రజాప్రతినిధులకు క్యాంప్ ఆఫీసులు కట్టి వారి ఆత్మగౌరవాన్ని పెంచింది కేసీఆర్ గారు కానీ వాటిని ధ్వంసం చేస్తూ తెలంగాణ గౌరవాన్ని దిగదార్చుతున్నది అధికార కాంగ్రెస్....ప్రధాన ప్రతిపక్ష నాయకుడి క్యాంప్ ఆఫీసుపై దాడి జరుగుతుంటే చోద్యంగా చూసిన పోలీసు యంత్రాంగం. ఒక ప్రధాన ప్రతిపక్ష నాయకుడి క్యాంప్ ఆఫీస్ కు రక్షణ లేకపోతే, ఈ రాష్ట్రంలో సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి స్వయంగా హోంశాఖ చూస్తున్న ముఖ్యమంత్రి ఈ దాడికి బాధ్యత వహించాలి. రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలపై రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. ఈ ఘటనపై రాష్ట్ర డిజిపి గారు స్పందించి దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రేక్షకపాత్ర వహించిన పోలీసుల పై చర్య తీసుకోవాలి.




## అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశం

చిట్యాల మండలం వెంబావి గ్రామంలోనీ అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మీ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కమిటీలో సర్పంచ్ గుణగంటి అలివేలు వెంకన్న మాట్లాడుతూ ప్రతి గర్భిణీ బాలింత అంగన్వాడీ కేంద్రం నుండి అందించే పౌష్టికమైన ఆహారం తీసుకోవాలి అని చెప్పడం జరిగింది. ఆకు కూరలు పప్పు ఉడికించిన కోడి గుడ్డు పాలు తీసుకోవాలి అని చెప్పడం జరిగింది.... న్యూట్రీషన్ లోపం లేకుండా ప్రోటీన్లు కలిగిన ఆహారం తీసుకోవాలి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుణగంటి అలివేలు వెంకన్న , కమిటీ సభ్యులు గర్భిణి బాలింతలు, గుణగంటి బిక్షపతి గౌడ్ , ఆశా వర్కర్ లక్ష్మీ, అంగన్వాడీ టీచర్ సునీత, తదితరులు పాల్గొనడం జరిగింది

## ఘనంగా హైదర్‌గూడలో హిందూ సమ్మేళనం






**గండిపేట(క్రైం మిర్రర్):** అత్తాపూర్ సర్కిల్ హైదర్‌గూడలో హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా న్విహధించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరాల ప్రస్థానాన్ని పురస్కరించుకోని హిందూ సమాజంలో చైతన్యం నింపడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదర్‌గూడలోని గాంధీ విగ్రహం సమీపంలో నిర్వహించిన ఈ హిందూ సమ్మేళనంలో దాదాపు 1000 మంది వరకు ప్రజలు పాల్గొన్నారు. హిందువుగా జీవించు, హిందువునని గర్వించు అనే నినాదంతో హిందూ బంధువులందరినీ ఏకం చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎం.విశ్వనాథ్‌శర్మ, ఆర్ఎస్ఎస్ తెలంగాణ సహ ప్రాంత కార్యవాహ ఉప్పలంచ మల్లికార్జున్,న ప్రముఖ హైకోర్టు న్యాయవాది మోనిక సుంకరలు పాల్గొన్నారు. హిందూ సమ్మేళనం కార్యక్రమానికి అధ్యక్షుడుగా కోలన్ జైపాల్‌రెడ్డి, ఆర్గనైజర్‌గా సిద్ధేశ్వర్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి వివేకానంద యూత్ అసోసియేషన్, శివాజీ యూత్ అసోసియేషన్ బాబు జగ్జీవన్‌రామ్ యూత్ అసోసియేషన్, ఇతర వివిధ కుల సంఘాలు ఉన్నాయి.

## పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం

### మణికొండ డాక్టర్ అబ్దుల్ కలాం పార్క్‌లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం



**గండిపేట(క్రైం మిర్రర్):** పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ప్రజలంతా ఆరోగ్యవంతంగా ఉంటారని జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డిలు అన్నారు. మణికొండలోని డాక్టర్ అబ్దుల్ కలాం పార్క్‌లో శనివారం మన కాలనీ-- మన బాధ్యతలో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని న్విహించారు. సుమారు 200 మంది కాలనీ వాసులు, సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, సీనియర్ సిటిజన్స్ ఆఫ్ మణికొండ సభ్యులు, ప్రకృతి ప్రేమికులు, ఆరోగ్యాభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శ్రీ చైతన్య కాలనీ, హుడా కాలనీ, ఎంప్లాయిస్ కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో హుడా కాలనీ అధ్యక్షులు రాజశేఖర్, మాజీ అధ్యక్షులు పెంటారెడ్డి, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు రఘుసతీష్‌కుమార్, సుగుణ, రామానుజం, ప్రభుజీ, భుజ్జయ్య, వెంకటేశ్వర్లు, మణి, తదితరులు పాల్గొన్నారు.



## మద్దులపల్లి మార్కెట్ కేంద్రం లో మొక్కజొన్న కొనుగోలు..

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 04:** పాలేరు శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మద్దులపల్లి మార్కెట్ యార్డ్ నందు మార్క్ ఫెడ్ వారి సౌజన్యంతో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఎదులాపురం వారి ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మద్దులపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ బైరు హరినాథ్ బాబు ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో డీఎంవో అలీం, డిసిఓ,గంగాధర్, డిఎం,మార్క్ ఫెడ్ సునీత, ఏవో,మరియు సొసైటీ సీఈఓ,స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ మరియు రైతులు ప్రజా ప్రతినిధులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 6న గాంధీ సరోవర్ ప్రాజెక్టు అభివృద్ధిపై గ్రామ సభ

గండిపేట(క్రైం మిర్రర్): గాంధీ సరోవర్ ప్రాజెక్టు అభివృద్ధిపై రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు గండిపేట మండల తహసీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. సర్కిల్ కార్యాలయంలో ఈనెల 6వ తేదీన ఉదయం 11 గంటలకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. గండిపేట మండల బండ్లగూడ జాగీరు గ్రామంలోని విస్తీర్ణం ఎకరాలు 10.34 గుంటలు భూమిని మూసి రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంటు ప్రాజెక్టు కింద గాంధీ సరోవర్ ప్రాజెక్టు అభివృద్ధి నిమిత్తం ప్రజాప్రయోజనార్థం అవసరం ఉందని భావించి భూసేకరణ, నష్టపరిహారం, పునరావాస, పునరుపాధి కల్పనపై సమీక్షించనున్నామన్నారు




## ఆరాంఘర్‌లో రోడ్డు విస్తరణ చర్యలు...

### చిరు వ్యాపారుల డబ్బాల తొలగింపు,

### భారీ పోలీసు బందోబస్తు

గండిపేట(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆరాంఘర్ వద్ద రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ పనుల్లో భాగంగా రహదారి పక్కన ఉన్న చిరు వ్యాపారుల డబ్బాలను అధికారులు తొలగించే చర్యలు చేపట్టారు. అయితే ఈ చర్యలపై స్థానిక వ్యాపారుల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఎలాంటి గొడవలు, ఉద్రిక్తతలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తగా భారీగా పోలీసులను మోహరించారు. అధికారులు, పోలీసులు సమన్వయంతో పరిస్థితిని అదుపులో ఉంచుతూ తొలగింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

**చిరు వ్యాపారుల ఆవేదన...**

ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఎలా తొలగిస్తారని కాస్త సమయం ఇస్తే తామే తొలగించుకుంటామని చిరు వ్యాపారులు రాజేంద్రనగర్ సర్కిల్ డిసి సురేందర్ రెడ్డిని ప్రాధేయపడ్డారు. వారి మాటలు పట్టించుకోకుండా డబ్బాలను తొలగిస్తున్నారు.

## ఉన్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్న ప్రతిభ బ్లూ ఇన్నోవేటివ్ స్కూల్




**కోదాడ ఏప్రిల్ 05 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ, జ్యోతి: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలి కోదాడ మున్సిపల్ 15వ వార్డ్ కౌన్సిలర్ ఇమామే షఫీ, 16వ వార్డ్ కౌన్సిలర్ ఏజాజ్ అహ్మద్ లు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ప్రక్కన గల ప్రతిభ బ్లూమ్ ఇన్నోవేటివ్ స్కూల్ లో స్పోర్ట్స్ మీట్, అండ్ కల్చరల్ ఫెస్ట్ లో ముఖ్య అతిథులు గా పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక స్థాయి నుండే పాఠశాల లో ఉన్నత ప్రమాణాలతో ఉన్నత విద్యా అర్హతలు అనుభవం కలిగి ఉన్న ఉపాధ్యాయులు ఉత్తమ విద్యా బోధన చేస్తున్నారని వారిని అభినందించారు. పేద మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్ విద్య ను అందిస్తూ పేరు సాధిస్తున్న స్కూల్ ప్రతిభ బ్లూమ్ ఇన్నోవేటివ్ స్కూల్ అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ షేర్ అలీ మాట్లాడుతూ. పాఠశాలను వ్యాపార దృక్పథం తో కాకుండా సామాజిక సేవా దృక్పథం తో అన్ని వర్గాల పిల్లలకు ఉన్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అతిధులను పాఠశాల యాజమాన్యం పక్షాన ఘనంగా సన్మానించారు. క్రీడల్లో విజేతలకు బహుమతులు అందించారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన లు కేక పుట్టించాయి. ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాల యజమాన్యం వార్డు కౌన్సిలర్లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రతిభ బ్లూమ్ నందిగామ బ్రాంచ్ ప్రిన్సిపల్ మస్తాన్, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.